

# ప్రజాస్పూర్తి

PRAJASPOORTHI TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PS NEWS

మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీది బాలరాజు | గురువారం 06-08-2026 | సంపుటి - 31 | సంచిక - 73 | రూ : 4 | పేజీలు: 8


# 'తుమ్మిడిహెట్టి'కి మహారాష్ట్రను ఒప్పించండి

## నాలుగు ప్రాజెక్టులకు పర్యావరణ అనుమతులు ఇవ్వండి

- కేంద్ర మంత్రులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వినతి
- సీఆర్ పాటిల్, భూపేందర్ యాదవ్‌లతో భేటీ



దిల్లీ: రాష్ట్రానికి సంబంధించిన ఐదు ముఖ్యమైన ప్రాజెక్టుల అనుమతుల విషయమై.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిల్లీలో ఇద్దరు కేంద్రమంత్రులను కలిసి చర్చించారు. రాష్ట్ర నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తదితరులతో కలిసి సీఎం బుధవారం ఉదయం కేంద్రమంత్రులతో భేటీ అయి.. వినతిపత్రాలు ఇచ్చారు. ప్రాణహిత నదిపై తుమ్మిడిహెట్టి వద్ద బ్యారేజీ నిర్మాణానికి మహారాష్ట్ర నుంచి అనుమతులు ఇప్పించాలని జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌కు, పాలమూరురంగారెడ్డి, గౌరవెల్లి, సీతమ్మ సాగర్, డిండి ప్రాజెక్టులకు పర్యావరణ అనుమతులు మంజూరు చేయాలని కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి భూపేందర్ యాదవ్‌కు విజ్ఞప్తి చేశారు. ముఖ్యమైన ప్రాజెక్టులకు వాటి నిర్మాణపనులు ప్రారంభమైన తర్వాత కూడా పర్యావరణ అనుమతులివ్వడానికి వెసులుబాటు కల్పిస్తూ సుప్రీంకోర్టు ఇటీవల తీర్పునిచ్చిన నేపథ్యంలో ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రాజెక్టుల అంశాన్ని కేంద్రమంత్రుల దృష్టికి తీసుకెళ్లారు. "తుమ్మిడిహెట్టి బ్యారేజీ ఎత్తు పెంపు తెలంగాణకు అత్యవసరం. కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని ఈ ప్రాజెక్టుకు మహారాష్ట్ర నుంచి అనుమతులు ఇప్పించాలి'' అని సీఆర్‌పాటిల్‌ను కోరారు. దీనిపై తాను ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి రాసిన లేఖ, ప్రధానమంత్రి కార్యాలయం స్పందించి దాన్ని జలశక్తి శాఖ పరిశీలనకు పంపిన విషయాన్ని పాటిల్ వద్ద ముఖ్యమంత్రి ప్రస్తావించగా.. ఆ లేఖ అందిందని ఆయన అంగీకరించారు. తుమ్మిడిహెట్టి వద్ద 148 మీటర్ల ఎత్తున బ్యారేజీ నిర్మాణానికి గతంలోనే రెండు రాష్ట్రాల మధ్య ఒప్పందం కుదిరిన విషయాన్ని సీఎం గుర్తు చేశారు. "బ్యారేజీ నిర్మాణాన్ని 152 మీటర్ల ఎత్తు వరకు పెంచితే తలెత్తే ప్రభావాలపై పుణెలోని సెంట్రల్ వాటర్ అండ్ పవర్ రీసెర్చ్ తరువాయి 2లో



## అంకితభావం

# సీనియారిటీకే పెద్దపీట

- నామినేటెడ్ పదవులు, ఎమ్మెల్సీ అభ్యర్థుల పేర్లపై దృష్టి
- జిల్లాల నేతలతో ఇన్‌ఛార్జి మంత్రుల సమీక్షలు

హైదరాబాద్, వరంగల్: నామినేటెడ్, పార్టీ కమిటీల పదవులు, ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికపై ఉమ్మడి జిల్లాల ప్రాతిపదికన ఇన్‌ఛార్జి మంత్రులు ఆరా తీస్తున్నారు. ఎమ్మెల్యేలు, స్థానిక నేతలతో సమీక్షలు నిర్వహిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీకి కనీసం ఏడేళ్లుగా అంకితభావంతో సేవలు అందిస్తున్న సీనియర్ నేతలకు నామినేటెడ్ పదవుల్లో 60% ఇవ్వాలని పార్టీ నిర్ణయించింది. ప్రధానంగా 2018 నుంచి 2023 వరకు ప్రతిపక్షంలో ఉన్న సమయంలో కాంగ్రెస్ తరఫున మండల, జిల్లా స్థాయుల్లో కష్టపడి పనిచేసిన స్థానిక నేతల వివరాలను అసెంబ్లీ

తరువాయి 2లో

# విద్యార్థులకు వీసాలు పెంచండి

- అమెరికా రాయబారి సెర్జియో గోర్‌తో భేటీలో సీఎం
- రాష్ట్రంలో పెట్టుబడికి విస్తృత అవకాశాలపై చర్చ



దిల్లీ: ఉన్నత విద్య కోసం అమెరికా వెళ్లే తెలంగాణ విద్యార్థులకు వీసాలు పెంచాలని... వీసా అపాయింట్‌మెంట్లు సకాలంలో లభించేలా సహకరించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భారత్‌లో అమెరికా రాయబారి సెర్జియా గోర్‌ను కోరారు. బుధవారం దిల్లీలో సెర్జియా గోర్‌తో సీఎం తరువాయి 2లో

# మళ్లీ మహిళా రిజర్వేషన్ బిల్లు!



- నియోజకవర్గాల పునర్విభజనపై ముందుకే
- రాహుల్‌తో కేంద్ర మంత్రి రిజిజు ప్రత్యేక భేటీ
- తమ రెండు డిమాండ్లపై తగ్గేది లేదన్న విపక్ష నేత

2లో



## దిగొచ్చిన మెటా.. భారత్‌కు

# క్షమాపణ చెప్పిన మార్క్ జుకర్‌బర్గ్

- డీప్‌ఫేక్‌లు, అభ్యంతరకర కంటెంట్ వ్యాప్తిపై చింతిస్తున్నట్లు వెల్లడి
- ప్రధాని మోదీ పోస్ట్ తొలగింపు వ్యవహారంలో కీలక పరిణామం
- తప్పులు జరిగాయని అంగీకారం, సేఫ్ హార్బర్ రక్షణపై కేంద్రం హెచ్చరిక
- ఢిల్లీలో ఐటీ కార్యదర్శితో మెటా ప్రతినిధుల ఉన్నత స్థాయి సమావేశం

2లో

# ఆపదవేళ సాంకేతిక అస్త్రం




- ఏఐ ఆధారిత జనరేషన్ డయల్ 112 ప్రారంభం
- పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్ కేంద్రంగా ఏకీకృత సేవలు

హైదరాబాద్: దేశంలోనే తొలిసారిగా అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కృత్రిమమేధ(ఏఐ) ఆధారిత జనరేషన్ డయల్ 112 సేవలను తెలంగాణ పోలీసులు ప్రారంభించారు. హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో తెలంగాణ పోలీసు శాఖ నెక్స్ట్ జనరేషన్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ సపోర్ట్ సిస్టమ్ (టీజీ ఈఆర్‌ఎస్‌ఎస్) డయల్ 112ను అందుబాటులోకి తెచ్చింది. పోలీస్, అగ్నిమాపక, అంబులెన్స్, మహిళా భద్రత, బాలల రక్షణ, ప్రకృతి విపత్తుల నిర్వహణ సేవలన్నీ ఒకే జాతీయ నంబరు కిందకు తీసుకొచ్చారు. ఈ అత్యవసర సేవల విభాగాన్ని రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్ బుధవారం ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో డీజీపీ తరువాయి 2లో

# మరణశిక్షకు భయపడను

- డిసెంబరులో నా దేశానికి వెళ్తా: హసీనా
- భారత్‌పై బంగ్లాదేశ్ మండిపాటు






# గ్లోబల్ ఐటీ మ్యాప్‌పై విశాఖ

* 'ఐబీఎం ఫ్యూచర్ నౌ' సెంటర్ ప్రారంభించిన లోకేశ్
* ప్రపంచవ్యాప్త ఏఐ, డిజిటల్ సేవలకు ఈ కేంద్రం సపోర్ట్

2లో

# అంకితభావం... సీనియారిటీకే పెద్దపీట

హైదరాబాద్, వరంగల్: నామినేటెడ్, పార్టీ కమిటీల పదవులు, ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికపై ఉమ్మడి జిల్లాల ప్రాతిపదికన ఇన్‌ఛార్జి మంత్రులు ఆరా తీస్తున్నారు. ఎమ్మెల్యేలు, స్థానిక నేతలతో సమీక్షలు నిర్వహిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీకి కనీసం ఏడేళ్లుగా అంకితభావంతో సేవలు అందిస్తున్న సీనియర్ నేతలకు నామినేటెడ్ పదవుల్లో 60% ఇవ్వాలని పార్టీ నిర్ణయించింది. ప్రధానంగా 2018 నుంచి 2023 వరకు ప్రతిపక్షంలో ఉన్న సమయంలో కాంగ్రెస్ తరఫున మండల, జిల్లా స్థాయిల్లో కష్టపడి పనిచేసిన స్థానిక నేతల వివరాలను అసెంబ్లీ నియోజకవర్గం వారీగా సేకరించాలని ఏఐసీసీ రాష్ట్ర ఇన్‌ఛార్జి మీనాక్షి సూచించారు. ఈ మేరకు అర్హులైన స్థానిక నేతల వివరాలను ఇన్‌ఛార్జి మంత్రులు సేకరిస్తున్నారు. 2023 డిసెంబరులో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఇతర పార్టీల నుంచి చేరిన వారికి కాకుండా అంతకుముందు కనీసం ఐదేళ్లపాటు కాంగ్రెస్ కోసం కష్టపడి పనిచేసినవారి బయోడేటాలనే ప్రధానంగా తీసుకుంటున్నారు. ఇప్పటికే తుంగతుర్తి, ఆసిఫాబాద్ వంటి నియోజకవర్గాల్లో మండల కాంగ్రెస్ అధ్యక్ష పదవుల భర్తీపై వివాదాలు తలెత్తినందున ఇకపై అలాంటి సమస్యలు రాకుండా పాతతరం నేతలకే 60% ఇవ్వాలని ఏఐసీసీ ఆదేశించింది. ఇతర పార్టీల నుంచి వచ్చినవారికి మూడు మండల కాంగ్రెస్ అధ్యక్ష పదవులను ఎలా ఇస్తారని తుంగతుర్తి నియోజకవర్గంలో నేతలు గొడవలకు దిగడంతో ఏఐసీసీ పలు సూచనలు ఇచ్చినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.

**సహకార సంఘాల పాలకవర్గాలకు...**

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (పీఏసీఎస్) పాలకవర్గాల్లో ఛైర్మన్లు, డైరెక్టర్ పదవులకు మండలాల వారీగా పార్టీ విధేయుల పేర్లను పంపాలని మంత్రులు సూచించారు. బుధవారం హైదరాబాద్‌లో ఉమ్మడి ఖమ్మం, వరంగల్, మహబూబ్‌నగర్ జిల్లాల ఇన్‌ఛార్జి మంత్రులు వాకిటి శ్రీహరి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, దామోదర్ రాజనర్సింహ ఆయాజిల్లాల నేతలతో సమీక్షలు నిర్వహించారు. త్వరలో ఖాళీ కానున్న ఎమ్మెల్సీ స్థానాలకు అభ్యర్థుల ఎంపికపై చర్చించారు. నల్గొండ ఖమ్మం వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి ఉమ్మడి ఖమ్మం, నల్గొండ, వరంగల్ జిల్లాల నుంచి ఐదేసి పేర్లు చర్చకు రాగా పొంగులేటి రాసుకొని పార్టీ పెద్దల ముందుంచి సర్వే నివేదికలను జోడించి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. ప్రభుత్వంపై రాజకీయ ప్రత్యర్థుల విమర్శలు, ఆరోపణలను సమర్థంగా తిప్పికొట్టాలని నిర్ణయించినట్లు ఓ ఎమ్మెల్యే వివరించారు. హైదరాబాద్ జిల్లా పరిధిలోని 15 అసెంబ్లీ నియోజకవర్గాల్లో జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పొన్నం స్థానిక నేతల నుంచి లిఖితపూర్వకంగా అభిప్రాయాలను సేకరిస్తున్నారు. సమర్థులైన అభ్యర్థుల ఎంపికలో స్థానిక నాయకుల అభిప్రాయాలకు ప్రాధాన్యముంటుందని చెప్పారు. పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియపై దృష్టిసారించాలని మంత్రులు నేతలకు సూచించారు.

## విద్యార్థులకు వీసాలు పెంచండి

ఢిల్లీ: ఉన్నత విద్య కోసం అమెరికా వెళ్లే తెలంగాణ విద్యార్థులకు వీసాలు పెంచాలని... వీసా అపాయింట్‌మెంట్లు సకాలంలో లభించేలా సహకరించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భారత్‌లో అమెరికా రాయబారి సెర్జియా గోర్‌ను కోరారు. బుధవారం దిల్లీలో సెర్జియా గోర్‌తో సీఎం భేటీ అయ్యారు. వీసా ఇంటర్వ్యూ స్లాట్లను పెంచాలని, దరఖాస్తుల పరిశీలనను వేగవంతం చేయాలని.. హెచ్ 1బీ వీసా ప్రాసెసింగ్, రెన్యువల్, వీసా స్టాంపింగ్‌ను సరళతరం చేయాలని ఈ సందర్భంగా సీఎం కోరారు. వీసా నిబంధనల్లో మార్పులపై ముందుగానే సమాచారమివ్వాలని సూచించారు. తెలంగాణలో అమెరికా సంస్థలకు విస్తృత పెట్టుబడి అవకాశాలున్నాయని.. ఐటీ, ఏఐ, లైఫ్ సైన్సెస్, ఫార్మా, పరిశోధన రంగాల్లో భాగస్వామ్యానికి రాష్ట్రం సిద్ధంగా ఉందని తెలిపారు. అమెరికా విశ్వవిద్యాలయాలు తెలంగాణ విద్యాసంస్థలతో కలసి పనిచేసేలా సహకరించాలని కోరారు. అమెరికాలో చదువుతున్న రాష్ట్ర విద్యార్థుల భద్రత, సంక్షేమంపై చర్చించారు. తెలంగాణ సంప్రదాయాలు, వంటకాలు, రాష్ట్ర బలాలపై సెర్జియో గోర్ చూపిన ఆసక్తిని సీఎం అభినందించారు. అమెరికా తెలంగాణ మధ్య సంబంధాలను మరింత విస్తరించేందుకు సంపూర్ణ సహకారం అందిస్తామని రాయబారి హామీ ఇచ్చినట్లు సీఎం కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది.

## అయోధ్య నిధుల కేసులో సాధువుల ప్రమేయం లేదు: సీఎం యోగి ఆదిత్యనాథ్

అయోధ్యలోని శ్రీరామ జన్మభూమి ఆలయ విరాళాల దుర్వినియోగం ఆరోపణల కేసులో సాధువులు, సంతుల ప్రమేయం ఏమీ లేదని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ స్పష్టం చేశారు. ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) సమర్పించిన ప్రాథమిక నివేదికలో ఈ విషయం వెల్లడైందని ఆయన మంగళవారం పేర్కొన్నారు. ఈ అంశంపై సమాజ్‌వాదీ పార్టీ, కాంగ్రెస్‌లు కేవలం రాజకీయ లబ్ధి కోసమే రాద్ధాంతం చేస్తున్నాయని యోగి ఆరోపించారు. ఉత్తరప్రదేశ్ ప్రతిష్ఠను మసకబార్చేందుకు, ప్రజలను తప్పుదోవ పట్టించేందుకే విపక్షాలు ప్రయత్నిస్తున్నాయని ఆయన విమర్శించారు. అసెంబ్లీలో నిర్ణీత ఎజెండాపై చర్చ జరపకుండా, సభా కార్యక్రమాలకు అంతరాయం కలిగించడం అప్రజాస్వామికమని, రాజ్యాంగ విరుద్ధమని ఆయన వ్యాఖ్యానించారు. ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ వర్షాకాల సమావేశాల్లో ఈ అంశాన్ని ప్రస్తావిస్తామని విపక్షాలు ప్రకటించడంతో ఈ వివాదం మరోసారి ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ కేసు విచారణ నిమిత్తం ఐజీ కిరణ్ నేతృత్వంలో నూతన సిట్‌ను ఏర్పాటు చేసినట్లు జూలై 27న రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు విన్నవించింది. ఈ కేసుకు సంబంధించి దర్యాప్తు బృందం ఇప్పటివరకు ఎనిమిది మందిని అరెస్టు చేసినట్లు అధికారులు వెల్లడించారు.

## గ్లోబల్ ఐటీ మ్యాప్‌పై విశాఖ.. 'ఐబీఎం ఫ్యూచర్ నౌ' సెంటర్ ప్రారంభించిన మంత్రి లోకేశ్

విశాఖపట్నం ఐటీ రంగంలో మరో కీలక మైలురాయిని అందుకుంది. ప్రపంచ టెక్నాలజీ దిగ్గజం ఐబీఎం (IBM), తన నూతన 'ఐబీఎం కన్సల్టింగ్ ఫ్యూచర్‌నౌ సెంటర్'ను విశాఖలో ఘనంగా ప్రారంభించింది. ప్రపంచవ్యాప్తంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ సేవలకు మద్దతు ఇచ్చే లక్ష్యంతో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. నగరంలోని ఇసుకతోట జంక్షన్‌లో ఉన్న లాన్సమ్ స్క్వేర్ భవనంలో ఏర్పాటు చేసిన ఈ సెంటర్‌ను రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్, ఐబీఎం ఇండియా, సౌత్ ఏసియా మేనేజింగ్ డైరెక్టర్ సందీప్ పటేల్‌తో కలిసి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అక్కడి ఏఐ గవర్నెన్స్ ఇంటిలిజెన్స్, కెమికల్స్ అండ్ పెట్రోలియం ఇండస్ట్రీ ఆపరేషన్స్ వంటి విభాగాల గురించి మంత్రి ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారు. ఈ ఫ్యూచర్‌నౌ సెంటర్, ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఐబీఎం ఖాతాదారులకు కన్సల్టింగ్ సేవలు, ఏఐఫస్ట్ ట్రాన్స్‌ఫర్మేషన్ ప్రాజెక్టులకు మద్దతు అందిస్తుంది. భారతదేశంలో సాంకేతిక ఆవిష్కరణలు, ప్రతిభావంతులైన మానవ వనరుల అభివృద్ధిపై ఐబీఎం పెడుతున్న పెట్టుబడులలో ఇది ఒక ముఖ్యమైన ముందడుగు. కృత్రిమ మేధస్సు (AI), హైబ్రిడ్ క్లౌడ్, సాఫ్ట్‌వేర్ ఇంజనీరింగ్, డేటా & అనలిటిక్స్, సైబర్ సెక్యూరిటీ, ఎంటర్‌ప్రైజ్ ట్రాన్స్‌ఫర్మేషన్ వంటి కీలక రంగాల్లో ఈ కేంద్రం సేవలు అందించనుంది.

*** భవిష్యత్ అవసరాలకు తగ్గ వర్క్‌ఫోర్స్ నిర్మాణం**

భారతదేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న సాంకేతిక కేంద్రాలలో ఆవిష్కరణలు, సేవల సామర్థ్యాలను విస్తరించాలనే ఐబీఎం వ్యూహానికి ఈ సెంటర్ నిదర్శనంగా నిలుస్తోంది. అపారమైన సాంకేతిక ప్రతిభ, బలమైన విద్యాసంస్థలు, వేగంగా ఎదుగుతున్న టెక్నాలజీ పర్యావరణ వ్యవస్థతో విశాఖపట్నం, గ్లోబల్ ఖాతాదారుల అవసరాలను తీర్చగల కీలక కేంద్రంగా ఎదుగుతోంది. ఈ సెంటర్ ద్వారా ఆంధ్రప్రదేశ్‌లో తన కార్యకలాపాలను బలోపేతం చేయడంతో పాటు, భవిష్యత్ అవసరాలకు తగిన సాంకేతిక నైపుణ్యాలున్న మానవ వనరుల అభివృద్ధికి తోడ్పడాలని ఐబీఎం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ, "ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డిజిటల్ సేవలు, సాంకేతిక ఆవిష్కరణలకు ప్రపంచ కేంద్రంగా విశాఖపట్నం ఆవిర్భవించడానికి ఐబీఎం ఫ్యూచర్‌నౌ సెంటర్ ఎంతగానో దోహదపడుతుంది. మా లక్ష్యం కేవలం పెట్టుబడులను ఆకర్షించడం కాదు, నాణ్యమైన ఉపాధిని సృష్టించడం, భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న ప్రతిభను అభివృద్ధి చేయడం, ఆంధ్రప్రదేశ్ యువత ప్రపంచ డిజిటల్ ఆర్థిక వ్యవస్థలో భాగమయ్యేలా ఒక సంపూర్ణ పర్యావరణ వ్యవస్థను నిర్మించడమే. ఏపీ పట్ల ఐబీఎం చూపుతున్న నిబద్ధతను స్వాగతిస్తున్నాం. విశాఖను ఏఐ, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ కోసం దేశంలోని అగ్రగామి కేంద్రాలలో ఒకటిగా తీర్చిదిద్దడానికి ఐబీఎంతో కలిసి పనిచేయడానికి ఎదురుచూస్తున్నాం" అని అన్నారు. ఐబీఎం ఇండియా, సౌత్ ఏసియా మేనేజింగ్ డైరెక్టర్ సందీప్ పటేల్ మాట్లాడుతూ, "వికసిత్ భారత్ 2047 లక్ష్య సాధనలో భాగంగా, డిజిటల్ యుగంలో ప్రపంచానికి నాయకత్వం వహించే అపూర్వ అవకాశం భారతదేశానికి ఉంది. ప్రతిభ, ఆవిష్కరణలు, సాంకేతిక సామర్థ్యాలను సమన్వయం చేసుకుని ఈ లక్ష్యాన్ని సాధించవచ్చు. విశాఖపట్నంలోని మా ఫ్యూచర్‌నౌ సెంటర్, ప్రపంచ స్థాయి ఆవిష్కరణలు, సాంకేతిక సేవల కేంద్రంగా భారతదేశ స్థాయిని మరింత బలోపేతం చేస్తుంది" అని తెలిపారు. ఐబీఎం కన్సల్టింగ్ ఫ్యూచర్‌నౌ సెంటర్ ఇండియా మేనేజింగ్ పార్ట్‌నర్ ఉషా శ్రీకాంత్ మాట్లాడుతూ, "విశాఖపట్నంలో అభివృద్ధి చెందుతున్న సాంకేతిక ప్రతిభ, బలమైన విద్యాసంస్థలు, టెక్నాలజీ ఎకోసిస్టమ్ వల్ల ఇది ప్రపంచ ఖాతాదారుల డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ అవసరాలకు మద్దతు ఇచ్చే కీలక కేంద్రంగా మారుతోంది. స్థానిక ప్రతిభను అత్యాధునిక సాంకేతిక నైపుణ్యాలతో సమన్వయం చేసి, స్థానిక యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పిస్తాం" అని వివరించారు. ప్రస్తుతం ఐబీఎం కన్సల్టింగ్, విశాఖపట్నంతో కలిపి భారతదేశంలోని అహ్మదాబాద్, బెంగళూరు, భువనేశ్వర్, చెన్నై, గురుగ్రామ్, హైదరాబాద్, కొచ్చి, కోల్‌కతా, ముంబై, పుణె సహా 15 నగరాల్లో ఫ్యూచర్‌నౌ సెంటర్లను నిర్వహిస్తోంది.

# మళ్లీ మహిళా రిజర్వేషన్ బిల్లు!

ఢిల్లీ: మహిళలకు చట్టసభల్లో 33% రిజర్వేషన్లను 2029 సార్వత్రిక ఎన్నికలకు ముందే కల్పించడానికి పార్లమెంటు ఆమోదం కోసం ప్రభుత్వం మరోసారి ప్రయత్నిస్తోంది. 543 లోక్‌సభ నియోజకవర్గాలను పునర్విభజించి 816కి పెంచే ప్రతిపాదనపైనా అడుగు ముందుకు వేయనుంది. దీనిలో భాగంగానే ప్రధాన విపక్షం కాంగ్రెస్‌తో సంప్రదింపులు ప్రారంభించింది. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా పార్లమెంటుకు వచ్చి తమ ప్రశ్నలకు సమాధానాలు చెప్పాలని విపక్షాలు పట్టువిడవకుండా ఆందోళన చేస్తున్న నేపథ్యంలో లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీతో పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు బుధవారం సుమారు 50 నిమిషాలసేపు భేటీ అయ్యారు. కాంగ్రెస్ అగ్రనాయకురాలు ప్రియాంకా గాంధీ కూడా పాల్గొన్నారు. బిల్లులు ఆమోదం పొందడానికి సహకరించాలని రిజిజు వారికి విజ్ఞప్తి చేశారు. దిల్లీలో ఉద్యమించిన విద్యార్థులపై హింస విషయంలో పార్లమెంటులో అమిత్ షా ప్రకటన చేయాలని, అయోధ్యలో విరాళాల చోరీపై చర్చ జరగాలని రాహుల్ స్పష్టంచేశారు. ఈ డిమాండ్లపై రాజీపడేదే లేదని తెగేసి చెప్పారు. నియోజకవర్గాల పునర్విభజన, మహిళా రిజర్వేషన్ బిల్లులపై ఆయన నుంచి రిజిజుకు ఎలాంటి హామీ లభించలేదని తెలుస్తోంది. పునర్విభజన అంశంపై విపక్ష వైఖరి ఏమిటనేది మంత్రి తెలుసుకోగోరారు. రాహుల్‌తో రిజిజు భేటీ కావడం గత పదిరోజుల్లో ఇది రెండోసారి.

**ప్రతి రాష్ట్రంలోనూ 50% సీట్లు పెంపు**

పార్లమెంటులో సంఖ్యాపరంగా కీలకమైన సమాజ్‌వాదీ పార్టీ, డీఎంకే నేతలతోనూ ప్రభుత్వం మాట్లాడనుంది. రాజ్యాంగ సవరణ బిల్లు ఆమోదానికి మూడింట రెండొంతుల మంది మద్దతు అవసరం. జనాభాతో సంబంధం లేకుండా ప్రతి రాష్ట్రంలో 50% చొప్పున సీట్లు పెంచేలా కొత్త నిబంధనను బిల్లులో చేర్చే అవకాశం ఉంది. గతసారి ప్రత్యేక సమావేశాల్లో 2/3వ వంతు బలం సమీకరించుకోవడం సాధ్యం కాలేదు. ఆ తర్వాత అధికార కూటమి బలం గణనీయంగా పెరిగింది. వర్షాకాల సమావేశాలు ఈ నెల 13తో ముగియనున్నాయి. ప్రత్యేక సమావేశాలు నిర్వహించే అవకాశం ఉందనే ఊహాగానాలు వినిపించినా అలాంటిదేమీ లేదని ప్రభుత్వం బుధవారం రాత్రి స్పష్టం చేసింది.

**బ్యాంకర్స్ బుక్ బిల్లుకు ఆమోదం**

బుధవారమూ లోక్‌సభలో నిరసనలు, అవాంతరాలు కొనసాగాయి. బ్యాంకింగ్ వ్యవస్థకు సంబంధించిన డిజిటల్ రికార్డులనూ న్యాయస్థానాల్లో సాక్ష్యాలుగా తీసుకోవచ్చని చెప్పే 'బ్యాంకర్స్ బుక్ ఎవిడెన్స్ బిల్లు 2026'ను గందరగోళం మధ్య మూజువాణి ఓటుతో సభ ఆమోదించింది. 1891 నాటి చట్టం బదులు దీనిని తీసుకువచ్చారు. బ్యాంకర్స్ బుక్ అంటే భౌతిక పుస్తకాలే కాకుండా ఎలక్ట్రానిక్, డిజిటల్, క్లౌడ్ ఆధారిత పత్రాలు అని నిర్వచనాన్ని మార్చారు.

*** జిల్లా కోర్టుల్లో 4.98 కోట్ల కేసులు: మేఘ్‌వాల్**

సుప్రీంకోర్టులో న్యాయమూర్తుల మొత్తం సంఖ్యను 38కి పెంచే బిల్లును రాజ్యసభ ఆమోదించింది. బిల్లుపై చర్చకు న్యాయశాఖ సహాయ మంత్రి అర్జున్‌రామ్ మేఘ్‌వాల్ సమాధానమిస్తూ హైకోర్టుల్లో 64 లక్షలు, జిల్లా కోర్టుల్లో 4.98 కోట్ల కేసులు పెండింగులో ఉన్నాయని తెలిపారు. సుప్రీంకోర్టు దక్షిణాది రాష్ట్రాల బెంచ్ ఏర్పాటు డిమాండ్లపై ఇప్పటివరకు సర్వోన్నత న్యాయస్థానం నుంచి ఆమోదం రాలేదని చెప్పారు.

## మరణశిక్షకు భయపడను

ఢిల్లీ: అరెస్టు, ఉరిశిక్ష ముప్పు ఉన్నా తమ దేశంలో ప్రజాస్వామ్యం, న్యాయాన్ని పునరుద్ధరించేందుకు ఈ డిసెంబరులో బంగ్లాదేశ్‌కు తిరిగి వెళ్తానని ఆ దేశ మాజీ ప్రధాని షేక్ హసీనా (78) ప్రకటించారు. ప్రజల తిరుగుబాటు ఫలితంగా అధికారాన్ని కోల్పోయి రెండేళ్ల కిందట భారత్‌కు పారిపోయి వచ్చిన ఆమె తొలిసారిగా బుధవారం వర్చువల్ విధానంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. "నేను నా దేశానికి వెళ్లేది అధికారం కోసం కాదు. బంగ్లాదేశ్‌ను తిరిగి అభివృద్ధి, లౌకికవాదం, సమృద్ధి బాట పట్టించేందుకే. అక్కడ నన్ను జైల్లో పెట్టే లేదా హత్య చేసే అవకాశాలున్నాయని తెలుసు. అయినప్పటికీ నా ప్రజలతో కలిసి ఉండేందుకు నా దేశానికి వెళ్తాను. 2024 జులై, ఆగస్టులో బంగ్లాదేశ్‌లో చెలరేగిన విద్యార్థుల శాంతియుత ఉద్యమం హింసాయుత రాజకీయ ఆందోళనగా మారేందుకు వ్యవస్థీకృత ముఠాలు పనిచేశాయి. దేశం నుంచి నన్ను బలవంతంగా వెళ్లగొట్టినప్పటికీ... నా ప్రజల నుంచి నేను ఎన్నడూ వేరు కాలేదు" అని హసీనా స్పష్టం చేశారు. అన్ని వేళలా బంగ్లాదేశ్‌కు భారత్ అండగా నిలబడిందంటూ ప్రశంసించారు. బంగ్లా ప్రజల పోరాటానికి అంతర్జాతీయ సమాజం మద్దతివ్వాలని హసీనా విజ్ఞప్తి చేశారు. దిల్లీలో హసీనా విలేకరుల సమావేశం నిర్వహించిన నేపథ్యంలో భారత్‌పై బంగ్లాదేశ్ మండిపడింది. ఈ పరిణామం భారత్‌బంగ్లా సంబంధాలపై ప్రభావం చూపుతుందని పేర్కొంది.

# మాజీ గవర్నర్ డీవై పాటిల్ కన్నుమూత

త్రిపుర, బీహార్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల మాజీ గవర్నర్ డీవై పాటిల్ కన్నుమూశారు. వయోభారం వల్ల ఎదురైన ఆరోగ్య సమస్యలతో మహారాష్ట్రలోని కొల్హాపూర్ లో ఆయన తుదిశ్వాస విడిచారు. ఆయన వయసు 90 సంవత్సరాలు. ఆయన మృతి పట్ల పలువురు ప్రముఖులు సంతాపం తెలిపారు. విద్య, వైద్యం, ప్రజా సేవా రంగాలలో ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని వ్యాఖ్యానించారు. 1935 అక్టోబర్ 22న జన్మించిన డీవై పాటిల్ దేశ విద్యా రంగానికి విశేష సేవలందించారు. ఆయన స్థాపించిన 'డీవై పాటిల్ గ్రూప్' ఆధ్వర్యంలో భారతదేశమంతటా 182కి పైగా విద్యా సంస్థలు, 7 డీమ్డ్ విశ్వవిద్యాలయాలు నడుస్తున్నాయి. మహారాష్ట్రలో ఎమ్మెల్యేగా రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన ఆయన, 2009 నుండి 2013 వరకు త్రిపుర గవర్నర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. అనంతరం బీహార్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలకు కూడా గవర్నర్‌గా సేవలందించారు. విద్యా, సామాజిక రంగాల్లో ఆయన చేసిన కృషికి గానూ 1991లో భారత ప్రభుత్వం ఆయనను 'పద్మశ్రీ' పురస్కారంతో సత్కరించింది.

# ఆపదవేళ సాంకేతిక అస్త్రం

హైదరాబాద్: దేశంలోనే తొలిసారిగా అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కృత్రిమమేధ (ఏఐ) ఆధారిత జనరేషన్ డయల్ 112 సేవలను తెలంగాణ పోలీసులు ప్రారంభించారు. హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో తెలంగాణ పోలీసు శాఖ నెక్స్ట్ జనరేషన్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ సపోర్ట్ సిస్టమ్ (టీజీ ఈఆర్ఎస్ఎస్) డయల్ 112ను అందుబాటులోకి తెచ్చింది. పోలీస్, అగ్నిమాపక, అంబులెన్స్, మహిళా భద్రత, బాలల రక్షణ, ప్రకృతి విపత్తుల నిర్వహణ సేవలన్నీ ఒకే జాతీయ నంబరు కిందకు తీసుకొచ్చారు. ఈ అత్యవసర సేవల విభాగాన్ని రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్ బుధవారం ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో డీజీపీ మాట్లాడారు. డయల్ 112 ప్రారంభం వ్యక్తిగతంగా తనకు ఎంతో సంతృప్తినిచ్చిందన్నారు. దీన్ని కొంపల్లి ప్రాంగణం నుంచి ఇక్కడకు మార్చేందుకు దాదాపు నాలుగేళ్లుగా ఎంతో ప్రయత్నం చేశామన్నారు. ఏఐని ఉపయోగించుకొని డయల్ 112 సేవలు వేగవంతంగా అందించడాన్ని అభినందించారు. సైబర్ సెక్యూరిటీ బ్యూరో అవగాహన కార్యక్రమంలో భాగంగా ఆయన... పోలీసు ఉన్నతాధికారులతో కలసి డయల్ 112, 'సురక్షా కా తిరంగా' పోస్టర్లను ఆవిష్కరించారు. హోంశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శిఖాగోయల్, టెక్నికల్ సర్వీసెస్ డీజీపీ వి.వి.శ్రీనివాసరావు, నగర సీపీ సజ్జనర్, సైబరాబాద్ సీపీ రమేశ్, మల్కాజిగిరి సీపీ సుమతి, కమాండ్ కంట్రోల్ సెంటర్ డైరెక్టర్ కమలాసన్‌రెడ్డి, అగ్నిమాపకశాఖ డీజీ విక్రమ్‌సింగ్‌మాన్, సీఐడీ డీజీ చారుసిన్హా, లా అండ్ ఆర్డర్ డీజీ మహేశ్‌భగవత్, ఐజీ చంద్రశేఖర్‌రెడ్డి తదితర పోలీసు ఉన్నతాధికారులతో కలసి డయల్ 112 సేవలను డీజీపీ ఆనంద్ పరిశీలించారు. ప్రకృతి విపత్తులు, ట్రాఫిక్ సమస్యలు, అగ్నిప్రమాదాల వంటి అత్యవసర సమయంలో పోలీసులు చేరటానికి ముందుగానే అక్కడ పరిస్థితిని అంచనా వేసి దిశానిర్దేశం చేసేందుకు డ్రోన్లను వినియోగిస్తామని కమలాసన్‌రెడ్డి డీజీపీ ఆనంద్‌కు వివరించారు.

# మళ్లీ దాడులకు దిగితే.. పశ్చిమాసియా ఇక అగ్నిగుండమే: ఇరాన్

తమ దేశంలోని విద్యుత్తు గ్రిడ్లు, వంతెనలు, పౌర మౌలిక సదుపాయాలపై అమెరికా, ఇజ్రాయెల్ దాడులు ప్రారంభిస్తే చూస్తూ ఊరుకోబోమని ఇరాన్ స్పష్టం చేసింది. మొత్తం పశ్చిమాసియా ప్రాంతాన్ని అగ్నిగుండంగా మార్చేస్తామని హెచ్చరించింది. ఇక, హర్మూజ్‌లో సమన్వయంపై ఒమన్‌తో అంగీకారానికి వచ్చినట్లు ఇరాన్ విదేశాంగ శాఖ ప్రతినిధి ఇస్మాయిల్ వెల్లడించారు. మూడో పక్షం (అమెరికాను ఉద్దేశిస్తూ) జోక్యం లేకుంటే త్వరలో సంయుక్త ప్రకటన విడుదల చేస్తామని తెలిపారు. దీంతో ప్రపంచ చమురు రవాణాకు కీలకమైన హర్మూజ్ జలసంధి (Strait of Hormuz) తిరిగి పూర్తిగా తెరుచుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి.

**అణ్వాయుధాలను అనుమతించం: ట్రంప్**

మరోవైపు పశ్చిమాసియాలోని పరిణామాలపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ (Donald Trump) స్పందించారు. ఇరాన్‌తో చర్చల ద్వారానే సమస్యను పరిష్కరించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. అయితే, ఆ దేశం అణ్వాయుధాలు తయారు చేసేందుకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించబోమని పునరుద్ఘాటించారు. తమ సైనిక చర్యలతో టెహ్రాన్ బలహీనపడిందన్నారు. ప్రస్తుతం చర్చలు సానుకూలంగా సాగుతున్నాయన్నారు. వెనెజువెలాతో అనుసరించిన విధానాన్నే ఇరాన్ విషయంలోనూ అమలు చేస్తున్నామని ట్రంప్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# మహిళలు, విద్యార్థినిల భద్రత కోసమే షీ టీంలు పని చేస్తున్నాయి

*** షీ టీం ఇన్స్పెక్టర్ గంగాధర్**




జగద్గిరిగుట్ట, ప్రజాస్ఫూర్తి : మహిళలు, విద్యార్థినిల రక్షణకు భద్రత కోసమే షీ టీంలు పనిచేస్తున్నాయని షీ టీం ఇన్స్పెక్టర్ గంగాధర్ అన్నారు. బుధవారం రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని గాంధీనగర్ లో గల ఠాగూర్స్ హైస్కూల్ లో విద్యార్థులకు షీ టీంలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన హాజరై షీ టీం వారి సేవలు, నూతన చట్టాలు, పోక్సో చట్టం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినులు ఆన్లైన్ సోషల్ మీడియా స్నేహాలతో జాగ్రత్తగా ఉండాలని, సోషల్ మీడియాలో వచ్చే ప్రకటనలు, లింక్ ల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మహిళల భద్రత , ఆన్లైన్ మోసాలపై , యాంటీ డ్రగ్స్, చెడు అలవాట్లకు అబ్బాయిలు దూరంగా ఉండాలని, అమ్మాయి ల జోలికి వెళ్తే కఠిన చర్యలు ఉంటాయి అని తెలిపారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ బండారి సాయికుమార్ ఆయనను శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శివ గోపి, మగ్దూం బీ, షీ టీం సభ్యులు , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యామ్నాయ పంటలతో అధిక ఆదాయం

**: జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**



జనగామ, ప్రజాస్ఫూర్తి : ఎల్‌నీనో వా తావరణ పరిస్థితులు, భూగర్భ జలాల పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని రైతు లు అధిక నీరు అవసరమయ్యే వరి సాగుకు బదులుగా తక్కువ నీటితో అధిక లాభాలు వచ్చే ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని జిల్లా కలెక్టర్ సందీ ప్ కుమార్ ఝా సూచించారు. దేవరు ప్పుల మండలం నీర్మాల గ్రామానికి చెం దిన ప్రగతిశీల రైతు నరేందర్ రెడ్డి వ్యవ సాయ క్షేత్రాన్ని బుధవారం సందర్శించి న కలెక్టర్, మల్బరీ, పట్టు పురుగుల పెంపకం, ఆయిల్ పామ్, మునగ పం టలను పరిశీలించి సాగు విధానాలు, డ్రిప్ ఇరిగేషన్, మార్కెట్ అవకాశాలపై రైతుతో చర్చించారు.రైతులు నీటి లభ్య తను దృష్టిలో ఉంచుకుని పంటల ప్రణాళిక రూపొందించుకోవాలని, నువ్వులు, కందులు, పెసర్లు, మినుములు, కుసు మ, ఆముదం వంటి ప్రత్యామ్నాయ పం టల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలనిసూ చించారు. పంటల వైవిధ్యీకరణ, సూక్ష్మ నీటిపారుదల పద్ధతులను అనుసరించ డం ద్వారా సాగు ఖర్చులు తగ్గడం తో పాటు అధిక ఆదాయం పొందవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో డీఏఓ అం బికా సోని, ఎంఏఓ మనోహిత్, ఏఈఓ సాయి కిరణ్, గ్రామ సర్పంచ్ సంధ్యారాణి, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# జైలు భరో కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

*** జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం నూతన్ కుమార్**




ప్రజాస్ఫూర్తి , భైంసా : నిర్మల్ జిల్లా ముధోల్ మండల కేంద్రంలో కరపత్రాలు విడుదల.తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం,తెలంగాణ రైతు సంఘం ,సిఐటియు ఆధ్వర్యంలో ఆగస్టు 10 తేదీ నాడు దేశవ్యాప్తంగా జరిగే జైలు భరో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ బుధవారం ముధోల్ మండల కేంద్రంలో పూలే విగ్రహం వద్ద కరపత్రాలను వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం నూతన్ కుమార్ జిల్లా అధ్యక్షులు డాకూర్ తిరుపతి, నాయకులు నాగుల నరస గౌడ్, చింతకుంట శంకర్, సిఐటియు ముధోల్ గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు వాగ్మారే శంకర్ విడుదల చేయడం జరిగింది.ఆగస్టు 10 తేదీ న దేశవ్యాప్తంగా జైలు బరో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఉపాధి హామీ కూలీలకు వ్యతిరేకంగా తీసుకొచ్చిన విబిజి రామ్ జి చట్టాన్ని రద్దు చేయాలన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలన్నారు. కార్మికులు వ్యవసాయ కూలీలులు హాజరై జయప్రదం చేయాలని ప్రజలు ప్రజాస్వానికి వాదులు ఉద్యమానికి మద్దతు తెలియజేయాలని కోరడం జరిగింది.

# జైల్ భరో ను విజయవంతం చేయాలి: సీఐటీయూ



జనగామ, ప్రజాస్ఫూర్తి : కేంద్ర బీజేపీ ప్ర భుత్వం అమలు చేస్తున్న కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, ఆగస్టు 10న క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో నిర్వహించే జైల్ భరో కార్యక్ర మాన్ని విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి సుంచు విజేం దర్ పిలుపునిచ్చారు. పట్టణం లోని పాత బీట్ బజార్‌లో ఆటో ట్రాలీ డ్రైవర్ల యూనియన్ జనరల్ బాడీ సమావేశం లో ఆయన మాట్లాడుతూ, కార్మిక చట్టా ల స్థానంలో తీసుకొచ్చిన లేబర్ కోడ్స్ కార్మికుల హక్కులను బలహీనపరిచా యని ఆరోపించారు.అ నంతరం జైల్ భరో కార్యక్రమానికి సం బంధించిన కరపత్రాలను ఆవిష్కరిం చారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు పి.ఉ పేందర్, మంగ మల్లేశం, రామాంజనే యులు,మోటే మల్లేష్,ఎల్లేశ్, సిద్ధయ్య, ఐలయ్య, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ అభివృద్ధికి కృషి

*** మెదక్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు నరసింహ చారి, సంగమేశ్వర్ లు**

ప్రజాస్ఫూర్తి, మెదక్ జిల్లా: జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా మెదక్ ప్రెస్ క్లబ్ అభివృద్ధికి కృషి చేస్తానని మెదక్ ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షుడు నరసింహ చారి తెలిపారు. బుధవారం మెదక్ పట్టణంలోని ప్రెస్ క్లబ్ భవనంలో ఎన్నికల కమిషన్ సభ్యులు మంగ శరత్ గౌడ్, భువనగిరి శేఖర్, అల్లాడి శేఖర్, యూసఫ్, పొగాకు రామకృష్ణ ఆధ్వర్యంలో నూతన అధ్యక్షుడు నరసింహ చారి, ప్రధాన కార్యదర్శి బచ్చు సంగమేశ్వర్ పదవీ బాధ్యతలు స్వీకరించి నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో అధ్యక్షుడు నరసింహ చారి మాట్లాడుతూ.. మెదక్ ప్రెస్ క్లబ్‌ను అన్ని హంగులతో తీర్చిదిద్దేందుకు పటిష్టమైన ప్రణాళిక రూపొందిస్తున్నట్లు తెలిపారు. ప్రెస్ క్లబ్ భవనంలో కుర్చీలు, టేబుళ్లు, ఫ్యాన్లు, తాగునీటి సౌకర్యం వంటి మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు చేపడతామని స్పష్టం చేశారు.అలాగే జర్నలిస్టుల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతామని వెల్లడించారు. ప్రతి జర్నలిస్టు పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల ఫీజుల్లో, వారి కుటుంబ సభ్యులకు హాస్పిటల్ బిల్లుల్లో రాయితీలు కల్పించేలా కార్యాచరణ రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఈ విషయమై ఆయా విద్యాసంస్థల యాజమాన్యాలు, ఐఎంఏ ప్రతినిధులతో చర్చలు జరిపి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. ఎన్నికల వరకు మాత్రమే గ్రూపులు ఉన్నాయని, ఇకపై ఎలాంటి విభేదాలకు తావులేకుండా అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రెస్ క్లబ్ నిర్వహణలో పూర్తి పారదర్శకత పాటిస్తూ, సమిష్టి నిర్ణయాలతో బాధ్యతలను నిర్వర్తిస్తామని స్పష్టం చేశారు.

**నూతన కార్యవర్గం:**

అధ్యక్షుడు - శివ్వన్నగారి నరసింహ చారి, ప్రధాన కార్యదర్శి - బచ్చు సంగమేశ్వర్, కోశాధికారి - చెవిటి అశోక్, గౌరవ అధ్యక్షులు - కామటి కృష్ణ, గోపాల్ గౌడ్, కార్యనిర్వహక అధ్యక్షుడు - జి. వెంకటేష్ గౌడ్, ఉపాధ్యక్షులు - రియాజుద్దీన్, నీలం, ఫసియొద్దీన్, వారాల శ్రీకాంత్, శ్రీహరి గౌడ్, సంయుక్త కార్యదర్శులు - రాజా గౌడ్, మల్లేశం, సిద్దేశం, ఫణిరాజ్, కార్తీక్, కార్యనిర్వహక కార్యదర్శి - ఎం.డి. రహమత్ అలీ, ప్రచార కార్యదర్శి - ఆర్. సందీప్, గౌరవ సలహాదారులు -శ్రీధర్, ఫారుక్ హుస్సేన్, హరినాథ్, నాగరాజు, కార్యవర్గ సభ్యులు - చింతల రమేష్, రాడ్వ లక్ష్మణ్, చల్ల రాహుల్, టి. సుభాష్, మల్లికార్జున్.ఈ కార్యక్రమంలో మాజీ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు శంకర్ దయాళ్ చారి, మాజీ ప్రధాన కార్యదర్శి ప్రసాద్, సీనియర్ జర్నలిస్టులు బాలేశ్వర్, మురళి, వికాస్, లక్ష్మీనారాయణ, ముప్వ నవీన్, సురేందర్ రెడ్డి, కనుగు పరశురామ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# సమాజ సేవలో ముందున్న లైన్స్ క్లబ్బులు

*** లయన్ డిస్ట్రిక్ట్ గవర్నర్ కేవీ ప్రసాద్**




ప్రజాస్ఫూర్తి, నల్లగొండ : ప్రపంచంలోని అనేక దేశాలలో లయన్స్ క్లబ్ సేవలు విస్తృతంగా సాగుతున్నాయని లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ కె వి ప్రసాద్ అన్నారు. మంగళవారం రాత్రి స్థానిక లయన్ భవన్లో నూతనంగా లైన్స్ క్లబ్ ఆఫ్ నల్గొండ మానస గోల్డ్ ను ఇన్స్టాలేషన్ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ నల్లగొండలో సుమారు 1500 మంది లయన్స్ ఉన్నారని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పేద ప్రజలకు ఉచిత కంటి వైద్య శిబిరాలు రక్తదాన శిబిరాలు వీల్స్ ఆన్ మీల్స్ స్కీం పేరుతో ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో రోగుల సహాయకులకు అల్పాహార భోజనం వంటి అనేక కార్యక్రమాలు చేపట్టామన్నారు. నూతనంగా ఏర్పడ్డ లైన్స్ క్లబ్ గ్లోబల్, అధ్యక్షుడు మంత్రవాది శ్రవణ్ కుమార్ తమ క్లబ్ తరపున సేవా కార్యక్రమాలు విస్తృతంగా చేసి గుర్తింపు తెచ్చుకోవాలన్నారు. మనం చేసే చిన్న సాయం వారికి ఎంతో ఉపశమనం కలుగుతుందని అన్నారు. నూతనంగా ఏర్పడ్డ లైన్స్ క్లబ్ ఆఫ్ నల్గొండ మానస గ్లోబల్ అధ్యక్షునిగా మంత్రివాది శ్రవణ్ కుమార్, మొదటి వైస్ ప్రెసిడెంట్గా కందుకూరి సురేష్, రెండవ ప్రెసిడెంట్ గా కరెంటు త్ మంగతా నాయక్, సెక్రటరీగా సింగం నాగేశ్వరరావు,మొదటి జాయింట్ సెక్రటరీగా మందడి లిఖిత, రెండవ జాయింట్ సెక్రటరీగా ధారా రాంబాబు, కోశాధికారిగా గగినపల్లి వెంకటరెడ్డి, కోఆర్డినేటర్ గా మందడి యాదవ రెడ్డి భాస్కర్ రెడ్డి సద్గురు ప్రసాద్ ఎలిషాల న్యూటన్ అనుదీప్ నరేష్‌రెడ్డి రవికుమార్ ప్రియాంక సింగం హర్షిత మంత్రవాది ఏంజెల్ రాంపల్లి తదితరులను కోఆర్డినేటర్లనుగా ఎన్నుకున్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన లైన్స్ క్లబ్ ప్రతినిధులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఐపిడి జి మదన్ మోహన్ రేపాల, డిస్టిక్ చీఫ్ అడ్వైజర్ జగిని భీమయ్య ఇన్స్టలేషన్ ఆఫీసర్ సతీష్ కుమార్ కోడె వెంకటేశ్వరరావు గుడిపూడి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వపాఠశాల, అంగన్ వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్




జనగామ, ప్రజాస్ఫూర్తి : జిల్లా లోని దేవరుప్పుల మండలం నీర్మాల గ్రామం లోని ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా బుధవారం ఆకస్మికంగా సందర్శిం చి విద్యా ప్రమాణాలు, చిన్నారుల పోష ణ, పరిశుభ్రతపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా 2వ తరగతి విద్యార్థుల కు ప్రభుత్వం అందజేసిన ఏకరూప దుస్తులను పంపిణీ చేసిన కలెక్టర్, విద్యార్థులతో మాట్లాడి వారి అభ్యాస సామర్థ్యాన్ని తెలుసుకున్నారు. ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, పిల్లల్లో చదువుపై ఆసక్తి పెంపొందించేలా బోధన ఉండాలని సూచించారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించి చిన్నారుల హాజరు, పోషకాహార పంపిణీ, ఆరోగ్య పరిస్థితిని పరిశీలించారు.చిన్నారులకు నాణ్యమైన, పరిశుభ్రమైన పోషకాహారం అందించడంతో పాటు కేం ద్రంలో పరిశుభ్రతను కచ్చితంగా పాటిం చాలని అధికారులకు సూచించారు.ఈ తనిఖీలో గ్రామ సర్పంచ్ సంధ్యారాణి, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 10న జైల్ బరో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి

*** సిపిఎం పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు నాగారపు పాండు**




గరిడేపల్లి, ప్రజాస్ఫూర్తి : ఎమ్మెస్ భవన్ గరిడేపల్లి లో రౌండ్ టేబుల్ సమావేశం నర్వహించారు ఈ కార్యక్రమాన్ని నిర్దేశించి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాగారపు పాండు మాట్లడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మికులు రైతులు వ్యవసాయ కూలీలపై సూపిస్తున్న విక్షతను నిరసిస్తూ జైల్బరో కార్యక్రమం జయప్రదం చేయాలని కోరారు. బుధవారం గరిడేపల్లి ఎమ్మెస్ భవన్లో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశం సిపిఎం మండల కార్యదర్శి ఎస్ కే యాకూబ్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాండు మాట్లాడుతూ 12 సంవత్సరాలుగా అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం 44 చట్టాలను నాలుగు చట్టాలుగా కుదించి కార్మికులకు సమ్మె హక్కు లేకుండా చేస్తుందని అన్నారు. భారతదేశంలో ఉన్న వ్యవసాయ రంగాన్ని దెబ్బతీసే విధంగా ఈ ప్రభుత్వం తీసుకునే నిర్ణయాల వల్ల దేశవ్యాప్తంగా ఆందోళన కొనసాగుతున్నాయని అన్నారు. ఇప్పటికే ఏలినో ప్రభావంతో వర్షాలు సరిగా లేకపోవడం వలన కూలీలు వలసలు పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల నివారణకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తగు చర్యలు తీసుకోవాలని కోరారు. రైతు కార్మిక వ్యవసాయ కూలీల సమస్యలపై ఈనెల 10న హుజూర్నగర్ లో జరిగే జైల్ బరో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు కే అనంత, ప్రకాష్, కొదమగుండ్ల నగేష్, కొట్టేపు సైదులు, పాండు నాయక్, దుగ్గి బ్రహ్మం ,హుజూర్నగర్ మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్, నేరేడుచర్ల మండల కార్యదర్శి శ్రీనివాస్, మఠంపల్లి మండల కార్యదర్శి బాలు నాయక్, దోసపాటి బిక్షం, నందిపాటి మట్టయ్య, రావుల వెంకన్న, శీలం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# 50 లక్షలతో సీసీ రోడ్డు పనులకు ప్రారంభించిన మున్సిపల్ వైస్ చైర్మన్




ప్రజాస్ఫూర్తి, మెదక్ జిల్లా: మెదక్ పట్టణంలోని 5 వ వార్డులో టియుఎఫ్ఐడిసి & యుఐడిఎఫ్ పథకాల కింద మంజూరైన 50 లక్షల నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను మున్సిపల్ వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్ మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా పట్టణ అభివృద్ధే తమ లక్ష్యమని స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు పని చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో 5వ వార్డు కౌన్సిలర్ మామిళ్ల ఆంజనేయులు, కో ఆప్షన్ సభ్యుడు తాహెర్, నాయకులు కానుగు భూపతి రాజు, మాజీ వైస్ చైర్మన్ రాగి అశోక్, పట్టణ అధ్యక్షుడు మందుల గంగాధర్, మున్సిపల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి. సత్యనారాయణ, మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ జె. నితిన్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మణుగురు ఓసి సింగరేణికి దక్కడం హర్షణీయం

*** ఎమ్మెల్యే కూనంనేని**




ప్రజాస్ఫూర్తి ,కొత్తగూడెం : మణుగూరు పికే బ్లాక్ సింగరేణికి దక్కడం హర్షణీయమని, ఇది సిపిఐ, ఏఐటియూసి విజయమని, భవిష్యత్లో సింగరేణి సంస్థ మనుగడకు మరిన్ని ఐక్య పోరాటాలు నిర్వహిస్తామని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎంఎల్ఎ కూనంనేని సాంబశివరావు అన్నారు. బుధవారం స్థానిక సిపిఐ కార్యాలయం శేషగిరి భవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మణుగూరు పికే ఓసి డిప్ ప్రైవేటు పరం కాకుండా సిపిఐ ఏఐటియూసి కలిసి చేసిన పోరాట ఫలితంగానే సింగరేణికి దక్కిందని చెప్పారు. కొత్తగూడెం ప్రాంతం మనుగడ సాగేందుకు పలు ప్రాంతాల్లో ఓపెన్ కాస్టు చేయవచ్చని , కొత్తగూడెంలో ఎయిర్ పోర్టు కోసం ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. ఈ విలేకరుల సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా, ఏఐటియుసి సంఘ నాయకులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించిన పోలీసులు



జనగామ, ప్రజాస్ఫూర్తి : వరంగల్ పోలీ స్ కమిషనర్ ఎన్. స్వేత ఆదేశాల మేర కు,ఏసీపీ భీమ్ శర్మ,సీఐ సత్యనారాయ ణ రెడ్డి ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్ ఎస్సై, పోలీసు సిబ్బందితో కలిసి ఇంటిగ్రేటెడ్ డిస్ట్రిక్ట్ ఆఫీసెస్ కాంప్లెక్స్ లో సైబర్ నే రాల పై అవగాహన కార్యక్రమం నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో ఐడీఓసీకి చెందిన వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. డిజిటల్ అరెస్ట్ మోసాలు, ఓటీపీ, బ్యాంకింగ్ మోసా లు, ఫిషింగ్ లింకులు, నకిలీ పెట్టుబడి పథకాలు, సోషల్ మీడియా మోసాలు వంటి సైబర్ నేరాల పై అవగాహన క ల్పించి, వాటి బారిన పడకుండా తీసు కోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అదేవిధంగా, సైబర్ మోసాలకు గురైన వెంటనే 1930 హెల్ప్‌లైన్కు ఫిర్యాదు చేయాలని లేదా జాతీయ సైబర్ క్రైమ్ పోర్టల్‌లో ఫిర్యాదు నమోదు చేయాలని సూచించారు. సైబర్ నేరాల నివారణ లో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండ డంతో పాటు, ప్రజల్లో కూడా సైబర్ భద్రత పై అవగాహన కల్పించాలని పోలీసు లు పిలుపునిచ్చారు.

# బిడ్డకు తల్లి పాలు ఎంతో శ్రేయస్కారం

*** సర్పంచ్ సిరం సుష్మ రెడ్డి**




ప్రజా స్ఫూర్తి , భైంసా : నిర్మల్ జిల్లా భైంసా మండలం కేంద్రం లోని దేగాం గ్రామంలో బిడ్డకు తల్లి పాలు ఎంతో శ్రేయస్కరమని బిడ్డ పుట్టిన వెంటనే తల్లికి ముర్రు పాలు పట్టించాలని దేగాం సర్పంచ్ సిరం సుష్మరెడ్డి సూచించారు.బుధవారం భైంసా మండలం లోని దేగాం గ్రామం లో తల్లి పాల వారోత్సవాలు నిర్వహించిన సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. గర్భిణీ లకు,చిన్నారులకు సరియైన పౌష్టిక ఆహారం అంగన్ వాడి టీచర్లు అందించాలన్నారు. గర్భిణీ లు సరియైన ఆహారం తీసుకుంటే ఆరోగ్య వంతమైన బిడ్డ పుడతారని, తల్లి బిడ్డ సురక్షితంగా ఉండాలన్న ఉద్దేశ్యంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పౌష్టిక ఆహారం పంపిణి చేస్తున్నాయన్నారు. బిడ్డకు ఆరు నెలల పాటు తల్లి పాలు అందించాలన్నారు. అంతకు ముందు గ్రామంలో అవగాహన ర్యాలీ చేపట్టారు.కార్యక్రమం లో సి. డి. పి. వో తో పాటు, సూపర్ వైజర్లు,ఆశావర్కర్ లు,అంగన్వాడీ టీచర్లు, పాల్గొన్నారు

# తల్లిపాలే శిశువులకు శ్రీరామరక్ష : జిల్లా కలెక్టర్ రాజర్షిషా




ఆదిలాబాద్ జిల్లా, ప్రజాస్ఫూర్తి :నవజాత శిశువుల ఆరోగ్యం, శారీరక, మానసిక వికాసానికి తల్లిపాలు ఎంతో కీలకమని జిల్లా కలెక్టర్ రాజర్షిషా తెలిపారు. తల్లిపాల వారోత్సవాల సందర్భంగా బుధవారం ఉదయం రిమ్స్ ఆస్పత్రి నుండి ఇందిరా ప్రియదర్శిని స్టేడియం వరకు నిర్వహించిన అవగాహన ర్యాలీని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా స్టేడియంలో మెడికల్ కళాశాల విద్యార్థులు, తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు నాటికలు, పాటల ద్వారా తల్లిపాల విశిష్టతపై ప్రజల్లో చైతన్యం తెచ్చారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. బిడ్డ పుట్టిన మొదటి ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే పట్టించాలని స్పష్టం చేశారు.ముర్రుపాలలో ఉండే యాంటీబాడీలు శిశువుకు అవసరమైన రోగనిరోధక శక్తిని అందిస్తాయన్నారు. కొన్ని గిరిజన గ్రామాలు, తండాల్లో తల్లిపాలు సరిగ్గా రాకపోతే ఆవు పాలు, తేనె వంటివి పట్టిస్తున్నారని, దీనివల్ల శిశువులకు ఇన్ఫెక్షన్లు వచ్చే ప్రమాదం ఉందన్నారు. పాలు పడని సమయంలో తల్లిబిడ్డల చర్మానికి చర్మం తగిలేలా చేసే 'కంగారూ మదర్ కేర్' వల్ల ప్రకృతి సిద్ధంగా తల్లిపాలు పడతాయని, రిమ్స్‌లో ఈ సౌకర్యం అందుబాటులో ఉందన్నారు. ఈ విషయంలో తల్లితో పాటు భర్త, అత్త, కుటుంబ సభ్యుల ప్రోత్సాహం ఎంతో అవసరమన్నారు. ఐసీఎంఆర్ 'సంకల్ప్' ప్రోగ్రామ్ ద్వారా నవజాత శిశు మరణాల రేటును తగ్గించగలిగామని, మెదడు వికాసానికి బిడ్డ పుట్టిన మొదటి వెయ్యి రోజులు అత్యంత కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు.అనంతరం వారోత్సవాల సందర్భంగా వైద్య కళాశాల విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన విజేతలకు కలెక్టర్ ప్రశంసా పత్రాలు, బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డా.సాధన, రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్, వైద్యులు వెంకట్ రెడ్డి, అశోక్, వైద్యశాఖ అధికారులు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతకు ఉచిత 4 వీలర్ టెక్నీషియన్ శిక్షణ

ప్రజాస్ఫూర్తి ,కొత్తగూడెం: కొత్తగూడెం పరిసర ప్రాంత నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో వి వి సి మోటార్స్ ఆధ్వర్యంలో విటుసి స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ద్వారా ఉచిత 4 వీలర్ సర్వీస్ టెక్నీషియన్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు . ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ శిక్షణకు 18 నుండి 28 సంవత్సరాల మధ్య వయస్సు గల నిరుద్యోగ యువకులు అర్హులని , 30 మంది విద్యార్థులకు నెల రోజులపాటు పూర్తిగా ఉచితంగా శిక్షణ అందిస్తామని ,శిక్షణ పూర్తి చేసిన అభ్యర్థులకు గ్యారెంటీగా ఉద్యోగ అవకాశాలు కల్పించడంతోపాటు వారికి సర్టిఫికెట్ అందిస్తామని నిరుద్యోగ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుతూ పూర్తి వివరాలకు సెల్ నెంబర్ ను 88853 52258 సంప్రదించవచ్చని వారు కోరారు .

## ఈవిఎం గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



ప్రజాస్ఫూర్తి, ఖమ్మం జిల్లా : సమీకృత జిల్లా కలెక్టరేట్ లోనీ ఈ.వి.ఎం. గోడౌన్ ను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డితో కలిసి బుధవారం తనిఖీ చేశారు. నెలవారి తనిఖీల్లో భాగంగా జిల్లా కలెక్టర్ ఈవిఎం గోడౌన్ ను తనిఖీ చేసి గోడౌన్ రూం సీల్ ను, సీసీ కెమెరాల పని తీరును పరిశీలించి తనిఖీ రిజిస్టర్ లో సంతకం చేసి భద్రతా సిబ్బంది షిఫ్టుల వారీగా చేస్తున్న డ్యూటీలో ఖచ్చితంగా సమయపాలన పాటించాలని, భద్రతా సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.జిల్లా కలెక్టర్ వెంట ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ పరాస్ కుమార్, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ రాజు, డిటి అన్సారీ, ఆర్ అండ్ బి, సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం

**: బీఆర్ఎస్ నాయకులు**



జీడిమెట్ల, ప్రజాస్ఫూర్తి : సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరమని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. బుధవారం చింతల్ లోని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో దరఖాస్తుదార కుటుంబసభ్యులకు బీఆర్ఎస్ నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య భద్రతే లక్ష్యంగా పనిచేసే నాయకులు బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ అని అన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేదలకు మెరుగైన వైద్యాన్ని అందించాలనే లక్ష్యంతో కుత్బుల్లాపూర్ బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ సూరారం డివిజన్ కు చెందిన ఇద్దరు నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరు చేయించారన్నారు. జీడిమెట్ల డివిజన్ సంజయ్ గాంధీ నగర్ కు చెందిన రాజేంద్రన్ దివ్యాన కు రూ.2,75,000 లక్షలు, జీడిమెట్ల డివిజన్ విశ్వకర్మ కాలనీ అశోక్ కుమార్ పండిత్ రూ.3,50,000/ లక్షలు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, సీనియర్ నాయకులు కొండకల్లా శ్రీనివాస్ రెడ్డి, జీవన్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, జీవన్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, యశ్వంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భావన డయా బెస్ట్ రైస్" ను ప్రారంభించిన ఎమ్మెల్యే



కుత్బుల్లాపూర్, ప్రజాస్ఫూర్తి : గాజులరామారం డివిజన్ మల్లారెడ్డి నగర్ చౌరస్తాలో నూతనంగా ఏర్పాటు చేసిన "భావన డయా బెస్ట్ రైస్" ను బుధవారం బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యాంత్రిక జీవనంలో మధుమేహం బారిన పడిన వారికి మధుమేహం నియంత్రణలో ఈ డయా బెస్ట్ రైస్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భావన దయ బెస్ట్ రైస్ చైర్మన్ సుధీర్, నిర్వాహకులు ప్రవీణ్, శ్రీనివాస్, శ్రీకాంత్, పాక్స్ చైర్మన్ పరుశ శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, తెలంగాణ సాయి, శశిధర్, మధు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి: ఎస్పీ సంకీర్త్




జయశంకర్ భూపాలపల్లి జిల్లా, (ప్రజా స్ఫూర్తి): డిజిటల్ యుగంలో రోజురోజుకూ కొత్త రూపాల్లో పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ సూచించారు. భూపాలపల్లి జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఘనపూర్ మండలం చెల్పూర్‌లోని కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్టు (కేటీపీపీ) ఉద్యోగులకు "సురక్షా కా తిరంగా" కార్యక్రమంలో భాగంగా బుధవారం సైబర్ నేరాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఆన్‌లైన్ లావాదేవీల సమయంలో తెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, సందేశాలు, అనుమానాస్పద లింకులు, ఓటీపీలు, బ్యాంకు ఖాతా వివరాలు, వ్యక్తిగత సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ పంచుకోవద్దని సూచించారు. డిజిటల్ అరెస్ట్, పెట్టుబడులు, ట్రేడింగ్, కేవైసీ అప్‌డేట్, పార్ట్‌టైమ్ ఉద్యోగాలు, లోన్ యాప్స్, క్రిప్టో కరెన్సీ పెట్టుబడుల పేరుతో జరుగుతున్న మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. సైబర్ మోసానికి గురైన వెంటనే మొదటి గంట (గోల్డెన్ అవర్) అత్యంత కీలకమని, వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు కాల్ చేయడం లేదా www.cybercrime.gov.inలో ఫిర్యాదు నమోదు చేయాలని తెలిపారు. త్వరగా ఫిర్యాదు చేస్తే మోసపోయిన నగదును నిలిపివేసి తిరిగి పొందే అవకాశం ఉంటుందని వివరించారు. లోన్ యాప్స్‌కు దూరంగా ఉండి, బ్యాంకుల ద్వారానే రుణాలు పొందాలని, అధిక లాభాల ఆశ చూపే క్రిప్టో పెట్టుబడులను నమ్మవద్దని సూచించారు.ఈ కార్యక్రమంలో జెన్‌కో ఇన్‌చార్జ్ సీఈ కోటేశ్వరరావు, అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్, భూపాలపల్లి డీఎస్పీ సంపత్‌రావు, ఘనపూర్ సీఐ కర్ణాకర్‌రావు, కేటీపీపీ అధికారులు, ఉద్యోగులు, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి అధికారులు-ప్రజాప్రతినిధుల సమన్వయం అవసరం

**: ఎమ్మెల్యే గండ్ర**




జయశంకర్ భూపాలపల్లి జిల్లా , (ప్రజా స్ఫూర్తి): గ్రామాల సమగ్ర అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రజాప్రతినిధులుఅధికారులు సమన్వయంతో పనిచేసినప్పుడే అభివృద్ధి ఫలాలు ప్రజలకు చేరుతాయని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. టేకుమట్ల మండల కేంద్రంలోని ఎంఆర్సీ భవనంలో బుధవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని వివిధ శాఖల పనితీరును సమీక్షించారు. వ్యవసాయం, ఉద్యానవనం, ఆరోగ్యం, పశుసంవర్ధక, మిషన్ భగీరథ, ఆర్‌డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్, విద్య, విద్యుత్, మహిళా శిశు సంక్షేమం, రెవెన్యూ, గృహనిర్మాణం, బీసీ, ఎస్సీ సంక్షేమ శాఖల ప్రగతి, పెండింగ్ పనులపై శాఖల వారీగా అధికారులతో సమీక్ష నిర్వహించారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచడంతో పాటు సాంకేతిక సలహాలు అందించాలని వ్యవసాయ శాఖ అధికారులను కోరారు. పశుసంవర్ధక సేవలు గ్రామాలకు చేరేలా చర్యలు తీసుకోవాలని, ఆరోగ్య శాఖ గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలను మెరుగుపరచాలని ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు మౌలిక వసతులు, పరిశుభ్రత, తాగునీరు, మధ్యాహ్న భోజన పథక అమలును పర్యవేక్షించాలని విద్యాశాఖ అధికారులకు సూచించారు. సమావేశంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి, ఎంపీడీవో, తహసీల్దార్, వివిధ శాఖల జిల్లా, మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, సర్పంచులు పాల్గొన్నారు.

# లక్ష మొక్కలు నాటడమే నా లక్ష్యం

* **దైద హర్షిత్.చైల్డ్ లైన్ జిల్లా అవార్డు గ్రహీత**



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి : మహబూబాబాద్ జిల్లా కేంద్రం లో ఇందిరా నగర్ 24 వార్డుకు చెందిన దైద హర్షిత్ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ఈ విద్యార్థి తన చిన్న వయస్సులోనే పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేస్తూ అందరికి ఆదర్శంగా నిలుస్తున్నాడు.చిన్న వయసులో ఈ ఆలోచన రావడానికి కారణం తన తండ్రి దైద వెంకన్న ప్రకృతి ప్రేమికుడు కావడం వలన తండ్రిని చూసి హర్షిత్ కూడా ప్రకృతిని కాపాడాలని ఒక దృఢ శంకల్పంతో తండ్రి సహకారంతో వారి ఇంటికి వచ్చిన వారికి మొక్కలు పంపిణి చేసేవాడు.అలాగే కాలి సమయంలో తన తండ్రి తో కలసి మొక్కలు నాటేవాడు.3వ తరగతి చదువుతున్నప్పటికే పది వేల మొక్కలు పంపిణి చేశాడు. ఇతని సేవలను గుర్తించి చైల్డ్ లైన్ జిల్లా అధికారులు ఇతనికి" జిల్లా చైల్డ్ లైన్ అవార్డు ఇచ్చారు.ఒక అధికారి వ్యక్తి గతంగా కొంత పరితోశకం కూడా ఇచ్చారు.ఈ అవార్డు చైల్డ్ లైన్ జిల్లా అధికారి నాగమణి. అప్పటి డీస్పీ నగేష్ చేతుల మీదగా అందుకున్నారు.ఇప్పుడు 9వ తరగతి చదువు తున్నాడు హర్షిత్ పర్యావరణం తో పాటు తన నైపుణ్యంతో స్టడీ లైటుని,పడవలు, జేసీబీ,విమానం, రైతు నాగలి,తుపాకీ, ఫ్యాను ఇలా ఎన్నో తయారు చేసినవి పత్రికలల్లో భలే బాల సైన్టిస్టు అని కూడా వార్తలు రాశారు. వీటితో పాటు అంబేద్కర్ పాత్ర,నాగలి పట్టుకొని రైతు నాగలి పాత్ర మంచి పేరు తో పాటు అందరి మన్ననాళ్లు పొందాడు.ఈ వార్త కూడా న్యూస్ లో వచ్చింది.హర్షిత్ ఇప్పటి వరకు 30 వేల మొక్కలు పంపిణి చేశాడు. ఎస్పీ. మున్సిపల్ కమిషనర్. వన్య ప్రాణి సంరక్షణ రాష్ట్ర కమిటీ సభ్యుడు భానోత్ రవి కుమార్.ఎమ్మెల్యే మురళి నాయక్, ఆర్డిఓ తో కలసి స్కూల్స్. రోడ్లకు ఇరువైపులా మొక్కలు నాటాడు. ఇతను చేసిన సేవలను గుర్తించిన ఒక స్వచ్ఛంద సేవా సంస్థ హైదరాబాద్ లో జరిగిన ఒక కార్యక్రమం లో హర్షిత్ కు హై కోర్టు జడ్జి. జబ్బర్దస్తీ శేషు చేతుల మీదగా పర్యావరణ మిత్ర జాతీయ అవార్డు ఇచ్చారు.

# నిరుపేదల పాలిట వరం సీఎం సహాయనిధి

* **రూ.1.50లక్షల విలువైన ఎల్ఓసి చెక్కు అందజేత**
* **సర్పంచ్ సురుగు గౌరీ శ్రీనివాస్ గౌడ్**



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్స చేయించుకోలేని నిరుపేదల పాలిట సీఎం సహాయనిధి వరం లాంటిదని దేవలమ్మ నాగారం సర్పంచ్ సురుగు గౌరీ శ్రీనివాస్ గౌడ్ అన్నారు. చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగారం గ్రామానికి చెందిన సిలివేరు పద్మమ్మకు మంజూరైన రూ.1.50లక్షల విలువైన ఎల్ఓసి చెక్కును కుటుంబ సభ్యులకు బుధవారం సర్పంచ్ గౌరీ శ్రీనివాస్ గౌడ్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ గౌరీ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ గ్రామానికి చెందిన సిలివేరు పద్మమ్మ గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతుందని విషయం తనకు తెలిసిన వెంటనే మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా, వెంటనే ఆయన స్పందించారు. చికిత్స నిమిత్తం రూ.1.50లక్షల విలువైన ఎల్ఓసిచెక్కును మంజూరు చేయించారు. ఆపద సమయాల్లో నిరుపేదలను ఆదుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం, ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ముందంజలో ఉంటారన్నారు. చెక్కు మంజూరికి సహకరించిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామాలయ చైర్మన్ పన్నాల రాజిరెడ్డి, గ్రామ ఉప సర్పంచ్ సుర్కంటి అనూప్ రెడ్డి, వార్డు సభ్యులు ఊదరి రమేష్, బొమ్మ శ్వేత, బొమ్మ అమరావతి, ఫాతిమా, దోనూరి కిరణ్ రెడ్డి, పాక రాము, సుంకరి శ్రీను, దేశట్ల చైతన్య, కాంగ్రెస్ నాయకుడు రాసాల జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## మోకు దెబ్బ కేసముద్రం డివిజన్ గా అధ్యక్షులు వడ్ల కొండా సుధాకర్ గౌడ్ నియామకం



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి : మహబూబాబాద్ జిల్లా, కేసముద్రం మండలం, కాట్రపల్లి కి చెందిన సమాజ సేవకులు,వడ్లకొండ సుధాకర్ గౌడ్, కేసముద్రం డివిజన్ మోకు దెబ్బ అధ్యక్షులుగా మహబూబాద్ మోకు దెబ్బ జిల్లా అధ్యక్షులు ముంజాల రాజేందర్ గౌడ్ బుధవారం నియామక పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మోకు దెబ్బ రాష్ట్ర కార్యదర్శి గడ్డం సమ్మయ్య గౌడ్ పాల్గొన్నారు.సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ కే సముద్రం డివిజన్ అధ్యక్షులుగా నియమించినందుకు జాతీయ అధ్యక్షులు అమరవేణి నర్సా గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్, కార్యదర్శి గడ్డం సమ్మయ్య గౌడ్, జిల్లా అధ్యక్షులు ముంజాల రాజేందర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి బూడిగే భద్ర సేనగౌడ్,గౌరవ సలహాదారులు గడ్డం విజయ్,ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ ఈ అవకాశం ఇచ్చిన నాకు గౌడ సంఘం బలోపేతం చేస్తానని ఐక్యత చాటుతానాన్ని కేసముద్రం డివిజన్లో అన్ని కమిటీల నిర్మాణం చేసి గౌడుల యొక్క సమస్యలు, యువకులకు విద్యలో ప్రోత్సహకం, అన్ని సమస్య లపైన నిరంతరం గా కొట్లాడుతూ బహుజన ఐక్యత చాటి సేవ చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో మోకు దెబ్బ జిల్లా అధ్యక్షులు ముంజాల రాజేందర్ గౌడ్, విగ్రహ కమిటీ అధ్యక్షులు జెరిపోతుల వెంకన్న గౌడ్,ఉప అధ్యక్షులు పెద్ది వెంకన్న గౌడ్, ఆర్గనైజేషన్ సెక్రెటరీ గండి వీరేందర్ గౌడ్, మోకు దెబ్బ రాష్ట్ర కార్యదర్శి గడ్డం సమ్మయ్య గౌడ్,జిల్లా ప్రధాన కార్యదర్శి బూడిగే భద్రసేన గౌడ్,అధికార ప్రతినిధి లింగాల విరభద్రం గౌడ్ పాల్గొన్నారు.

## గీత కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి




ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు కల్లుగీత కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని లేనియెడల కల్లు గీత కార్మికుల ఆగ్రహానికి రాష్ట్ర ప్రభుత్వం గురికాక తప్పదని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు , రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల రమణ హెచ్చరించారు. గీతన్నల చైతన్య యాత్ర సూర్యాపేట జిల్లా కేంద్రానికి చేరుకున్న సందర్భంగా ఖమ్మం క్రాస్ రోడ్ లో యాత్ర బృందానికి పూలమాలలతో ఘనస్వాగతం పలికారు. పట్టణం లో భారి ర్యాలి నిర్వహించారు. పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో జిల్లా అధ్యక్షులు ఎలుగూరి గోవింద్ అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో వారు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రభుత్వ జీవో ప్రకారం 50 సంవత్సరాలు పైబడిన గీతా కార్మికులందరికీ పింఛన్ ఇవ్వాలన్నారు. రాష్ట్రంలో ఉన్న కోటి తాటి, ఈత చెట్లకు నెంబర్లు వేసి చెట్లను రక్షించాలని డిమాండ్ చేశారు. తాటి, ఈత చెట్లను నరికిన వారిని కఠినంగా శిక్షించాలని కోరారు. ప్రతి సొసైటీకి ఐదు ఎకరాల భూమి ఇవ్వాలన్నారు. కోటి వరాల పథకంలో కల్లుగీత సొసైటీలకు ఇచ్చిన భూములకు ఫెన్సింగ్, నీటి సౌకర్యం కల్పించి తాటి ఈత ఖర్జూర చెట్లు పెంచాలన్నారు. వృత్తి చేసే వారందరికీ కాటమయ్య రక్షణ కవచం ఇవ్వాలన్నారు. ఆగస్టు 18న సర్దార్ సర్వాయి పాపన్న జయంతి రోజు ట్యాంక్ బండ్ పై పాపన్న విగ్రహాన్ని ప్రతిష్టించి రాష్ట్ర ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. సర్వాయిపేట, తాటికొండ, కిలాసాపురం తదితర కోటలను పర్యాటక కేంద్రాలుగా ప్రభుత్వం అభివృద్ధి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర నాయకులు చౌగాని సీతారాములు, గౌని వెంకన్న, కొండం కరుణాకర్, మడ్డి అంజిబాబు, గౌని సాంబయ్య, జిల్లా నాయకులు తుమ్మల సైదయ్య, ఉయ్యాల నగేష్, గుణగంటి కృష్ణ, బత్తుల జనార్దన్, బోడపట్ల జయమ్మ, జెర్రిపోతుల కృష్ణ, బట్టి పెల్లి నాగ మల్లయ్య, బోడపట్ల సుదర్శన్, బుర్ర సుధాకర్, తాళ్లపల్లి నరసయ్య, సురుగు రాజేష్ గౌడ్, గుండ గాని శ్రీను, కలగాని సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘోర రోడ్డు ప్రమాదం.. కానిస్టేబుల్ ధనుంజయ మృతి

జనగామ,ప్రజాస్ఫూర్తి : జిల్లా లోని రఘునాథపల్లి మండలం కోమళ్ల టోల్ గేట్ సమీపంలో బుధవారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో హసన్‌పర్తి పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ ధనుంజయ అక్కడికక్కడే మృతి చెందారు. హైదరాబాద్ - వరం గల్ జాతీయ రహదారిలో బైక్ పై ప్రయాణిస్తున్న ధనుంజయ ఎదురుగా వస్తున్న కారును ఢీకొనడంతో ఈ ప్రమా దం జరిగినట్లు సమాచారం. ప్రమాద తీ వ్రతకు ఆయన అక్కడి కక్కడే ప్రాణా లు కోల్పోయారు. సమాచారం అందు కున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చే సుకుని పోస్టుమార్టం నిమిత్తం ఏరియా ఆస్పత్రికి తరలించారు. ఘటన పై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన్నట్లు పోలీసులు తెలిపారు.

# హమాలీ కార్మికుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి

**: ఐఎఫ్టియు డిమాండ్**

మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి : హమాలి కార్మికుల కోసం ప్రత్యేక సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి ప్రతి కార్మికులను నమోదు చేయాలని 50 సంవత్సరాల నిన్నే ప్రతి హమాలీ కార్మికుడికి నెలకు 10,000 పెన్షన్ అందించాలని ప్రతి కార్మికుడికి ఈపీఎఫ్ ఈఎస్ఐ గ్రూప్ ఇన్సూరెన్స్ ప్రమాద భీమ తప్పనిసరిగా అమలు చేయాలని ఆరోగ్య భీమా పిల్లల విద్య సహాయము ప్రసూతి ప్రయోజనాలు వివాహ సహాయం గృహనిర్మాణ సహాయం సహజ మరణం ప్రమాద మరణ పరిహారము అంత్యక్రియల సహాయం వంటి సంక్షేమ పథకాలు అమలు చేయాలని వ్యవసాయ మార్కెట్ గోధములు మిల్లులు పరిశ్రమలలో సీజన్ సమయంలో స్థానిక హమాలీ కార్మికులకు ప్రాథమిక ఇవ్వాలని స్థానిక కార్మికుల ఉపాధిని



దెబ్బతీసే విధంగా కాకుండా స్థానిక కార్మికులకే ఉపాధి కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కాంట్రాక్టర్లు ఏజెన్సీల ద్వారా జరుగుతున్న శ్రమ దోపిడిని అరికట్టి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వ్యవసాయ మార్కెట్లో పనిచేసే ప్రతి కార్మికుడికి సంవత్సరానికి ₹10,000 బోనస్ అందించాలని ప్రతి కార్మికుడికి యూనిఫామ్ దుస్తుల కోసం సంవత్సరానికి 5000 మంజూరు చేయాలని ప్రభుత్వ ప్రైవేటు గోదాం రైస్ మిల్లులు ఇతర సంస్థలు పనిచేసే అమాలి కార్మికులకు కూడా బోనస్ యూనిఫామ్ సౌకర్యం కల్పించాలని పని సమయంలో జరిగే ప్రమాదాలకు పూర్తిగా నష్టపరిహారం చెల్లించి మరణించిన కార్మికుల కుటుంబ సభ్యులకు ఉద్యోగం లేదా జీవనభృతి కల్పించాలని మహిళా హమాలీ కార్మికులకు ప్రత్యేక రక్షణ ప్రసూతి సెలవులు, సంక్షేమ పథకాలు అమలు చేయాలని తదితర డిమాండ్లతో తెలంగాణ హమాలీ అండ్ మిల్ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టియు ఆధ్వర్యంలో కలెక్టర్కు వినతిపత్రం సమర్పించడం జరిగింది. హమాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కామ్రేడ్ పర్వత కోటేష్ మాట్లాడుతూ వ్యవసాయ మార్కెట్లు గోదాములు రైస్ మిల్లులు సిమెంటు ఎరువుల గోదాములు పరిశ్రమలు, ప్రైవేట్ సంస్థలో పనిచేస్తున్న హమాలి కార్మికుల తమ శారీరక శ్రమతో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు కీలక సేవలు అందిస్తున్నారు.ఈ కార్యక్రమంలో హమాలి సంఘం ప్రతినిధులు భూక్య శోభన్,సురేష్, లింగన్న, నరేష్, శంకర్, వీరన్న, గోపి తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలే బిడ్డకు... సంపూర్ణ ఆరోగ్యం

*** విద్యానగర్ కాలనీ సర్పంచ్ , ఉప సర్పంచ్**




ప్రజాస్ఫూర్తి , కొత్తగూడెం: చుంచుపల్లి మండల పరిధిలోని విద్యానగర్ కాలనీ గ్రామం నందు తల్లిపాల వారోత్సవాలలో భాగంగా చుంచుపల్లి సెక్టర్ సూపర్వైజర్ సీత మంగమ్మ ఆధ్వర్యంలో స్థానిక అంగన్వాడీ టీచర్స్ సమక్షంలో తల్లిపాల విశిష్టతను తెలుపుతూ ర్యాలీ నిర్వహించారు . ఈ కార్యక్రమంలో విద్యానగర్ కాలనీ సర్పంచ్ భూక్య శాంతి శ్రీ , ఉప సర్పంచ్ వాసిరెడ్డి మురళి పాల్గొని వారు మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు ఆరు నెలల వరకు తల్లిపాలే తాగించాలని , తల్లిపాలలో ఉండే కోలాస్ట్రమ్ బిడ్డకు రోగ నిరోధక శక్తిని ఇస్తుందని , పుట్టిన బిడ్డకు గంటలోపు తల్లిపాలు తాగించాలని , పిల్లలకు పాలు ఇవ్వటం వల్ల తల్లులకు రొమ్ము క్యాన్సర్ ముప్పు తగ్గుతుందని వారంటూ ఆరు నెలల అనంతరం పోషకాహారం అందించాలని అన్నారు . ఈ కార్యక్రమంలో విద్యానగర్ కాలనీ వార్డ్ మెంబర్స్ వాడపల్లి జకరయ్య , మాలోత్ శంకర్ , నాగమణి , రమాదేవి పూర్ణ ,, నాగమణి , రజిత , తో పాటు, డాక్టర్ పద్మ కుమార్, గ్రామపంచాయతీ ఈవో వెంకటేశ్వర్లు , పంచాయతీ గుమస్తా రామకృష్ణ , బిల్ కలెక్టర్లు, శానిటేషన్ సూపర్వైజర్ , ఆశ వర్కర్లు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ది సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య మ్యారేజ్ లైన్స్ అసోసియేషన్ జిల్లా కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట:ది సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య మ్యారేజ్ లైన్స్ అసోసియేషన్ నూతన కమిటీని బుదవారం శ్రీశైలం పుణ్యక్షేత్రంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బండారు రమేష్,,కార్యదర్శి గా నోముల వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులుగా మా శెట్టి మంగమ్మ, కోశాధికారి గా తాటికొండ వెంకన్న లు ఎన్నికయ్యారు. రెండు సంవత్సరముల కాలపరిమితికి గాను ఈ ఎన్నికలు నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షులు బండారు రమేష్ మాట్లాడుతూ పేద ఆర్యవైశ్యులకు ఉచితంగా సేవలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ది సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య మ్యారేజ్ లైన్స్ అసోసియేషన్ నాయకులు బెలిదే శ్రీనాథ్, నూనే పాండయ్య, నరేంద్రుని నవీన్,గజ్జి రమేష్, మిర్యాల సంపత్, వీర్లపాటి కేశవులు, గార్లపాటి జితేందర్, చంద్రకళ, తదితరులు పాల్గొన్నారు.

## జైలు భరో కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

*** సీపీఎం పట్టణ కార్యదర్శి బానోత్ సీతారాం నాయక్,**



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి : ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని సీపీఎం పట్టణ కార్యదర్శి బానోత్ సీతారాం నాయక్ అన్నారు.సీతారాం ఏచూరి నగర్ శాఖ సమావేశం రవి అధ్యక్షతన నిర్వహించగా, ముఖ్య అతిథిగా హాజరైన బానోత్ సీతారాం నాయక్ మాట్లాడుతూ దేశంలో కేంద్ర బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటాయని, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు తగ్గిపోయాయని, కార్మికుల హక్కులు హరించబడుతున్నాయని విమర్శించారు. నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంలో కేంద్ర ప్రభుత్వం వైఫల్యం కారణంగా విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారని ఆరోపించారు.విద్యా వ్యవస్థలో మార్పు కోరుతూ ఢిల్లీలోని జంతర్ మంతర్ వేదికగా లక్షలాది మంది విద్యార్థులు, యువత (జెన్ జీ) ఉద్యమిస్తే, కేంద్ర ప్రభుత్వం వారిపై టియర్ గ్యాస్ ప్రయోగించడం, లాఠీచార్జ్ చేయడం వంటి చర్యలకు పాల్పడిందని, ఇవి ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విమర్శించారు.నీతి ఆయోగ్ లెక్కల ప్రకారం గత పది సంవత్సరాల్లో దేశవ్యాప్తంగా సుమారు 94 వేల ప్రభుత్వ పాఠశాలలు మూతపడ్డాయని లేదా విలీనం చేయబడ్డాయని, ఇది ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని అన్నారు.ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శులు,పార్టీ సభ్యులు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

*** పోతుగల్ సర్పంచ్ పెద్దిగారి యాదమ్మ శ్రీనివాస్**

ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్: ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి అని పోతుగల్ గ్రామ పంచాయతీ సర్పంచ్ కోరారు. మంగళవారం ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అందజేస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని గ్రామాభివృద్ధి, సంక్షేమంలో భాగంగా స్థానిక సర్పంచ్ పెద్దిగారి యాదమ్మ శ్రీనివాస్ పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలలో భోజనం వండే విధానాన్ని, వంట గది పరిశుభ్రతను, వాడే పదార్థాల నాణ్యతను పరిశీలించారు. అనంతరం విద్యార్థులకు వడ్డిస్తున్న భోజనం రుచి, నాణ్యతను స్వయంగా తెలుసుకునేందుకు సర్పంచ్ విద్యార్థినులతో కలిసి కూర్చొని మధ్యాహ్న భోజనం చేశారు. విద్యార్థులకు అందించే ఆహారం పౌష్టికాహారంతో, పరిశుభ్రంగా ఉండాలని ఆదేశించారు. ఎలాంటి లోపాలు లేకుండా సమయానికి వేడి భోజనం వడ్డించాలని ఏజెన్సీ నిర్వాహకులకు, ఉపాధ్యాయులకు చెప్పారు. గ్రామంలోని ప్రభుత్వ బడుల్లో చదివే ప్రతి విద్యార్థి ఆరోగ్యం, చదువు తమ బాధ్యత అని సర్పంచ్ పెద్దిగారి యాదమ్మ శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినులు పాల్గొన్నారు.

## బౌరంపేట్ సమగ్రాభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్నాం

*** బిఆర్ఎస్ ఎల్పి విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్**



కుత్బుల్లాపూర్, ప్రజాస్ఫూర్తి : బౌరంపేట్ సమగ్రాభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్నామని బిఆర్ఎస్ ఎల్పి విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ అన్నారు. బుధవారం సిఎంసి దుండిగల్ సర్కిల్ పరిధి బౌరంపేట్ లో బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ అధికారులతో కలిసి పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులు సీఆర్ఎంపీ రోడ్డు నిర్మాణం, భూగర్భ డ్రైనేజీ, వాహనాల రద్దీ వంటి సమస్యలను ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ దృష్టికి తీసుకు వచ్చారు. అనంతరం బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ మాట్లాడుతూ వేగంగా విస్తరిస్తున్న నగరానికి అనుగుణంగా వెలుస్తున్న కాలనీలలోని ప్రజల మౌలిక వసతులను తీర్చేందుకు ప్రణాళిక బద్ధంగా భూగర్భ డ్రైనేజీ, త్రాగునీటి వసతితో పాటు అంతర్గత రోడ్ల నిర్మాణాన్ని చేపట్టి అభివృద్ధి పరుస్తామని అన్నారు. డిపిఎస్ స్కూల్ బొడ్రాయి ప్రధాన సిఆర్ఎంపి రహదారిలో భారీ వాహనాల రద్దీతో దెబ్బతిన్న రోడ్ల పరిస్థితిపై జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్వి కర్ణన్, ఈఈ రత్నాకర్ తో ఫోన్ లో మాట్లాడిన ఎమ్మెల్యే సిఆర్ఎంపి రోడ్డును వెంటనే అభివృద్ధిపరచాలన్నారు. భారీ వాహనాలతో ట్రాఫిక్ సమస్య జటిలంగా మారినందున భారీ వాహనాల రాకపోకలను నియంత్రిస్తూ ట్రాఫిక్ ని క్రమబద్ధీకరించేలా చర్యలు చేపట్టాలన్నారు. భూగర్భ డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరుస్తూ ఎగువ ప్రాంతంలోని మురుగునీటిని ప్రత్యామ్నాయ ఏర్పాట్ల ద్వారా మళ్లింపు చేపట్టి భూగర్భ డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ వెంకట మణికిరణ్, ఈఈ సుబ్రహ్మణ్యం, డీఈ పాపమ్మ, ఏఈ సురేందర్ నాయక్, డీజీఎం ప్రమీలా, ఏఈ వెంకటేష్, విద్యుత్ ఏఈ సాయి కిరణ్, పోలీస్ అధికారులు, పాక్స్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు శంభీపూర్ క్రిష్ణ, బెంబడి బుచ్చిరెడ్డి, నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మాదాసు వెంకటేష్,విష్ణువర్ధన్ రెడ్డి, మురళీ యాదవ్, హనుమంత్ రావు, సీనియర్ నాయకులు సురేందర్ రెడ్డి, ధర్మారెడ్డి, సాయిరెడ్డి, మన్నె శేఖర్ ముదిరాజ్, సాంబశివ రెడ్డి, బొబ్బ శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ జాగృతి దివస్ పోస్టర్లను విడుదల చేసిన జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల



ప్రజా స్ఫూర్తి, భైంసా: తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ జనరల్ ఆదేశాల మేరకు ప్రజల్లో సైబర్ నేరాలు, ఆన్లైన్ మోసాలపై అవగాహన కల్పించేందుకు ప్రతి నెల మొదటి బుధవారం నిర్వహిస్తున్న “సైబర్ జాగృతి దివస్” కార్యక్రమంలో భాగంగా, ఈరోజు భైంసా ఎస్పీ క్యాంపు కార్యాలయంలో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, ఐపీఎస్ “సైబర్ జాగృతి దివస్” పోస్టర్లను విడుదల చేశారు.ఈ సందర్భంగా జిల్లా నిర్మల్ జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, ఐపీఎస్ మాట్లాడుతూ,ప్రస్తుతం సైబర్ నేరగాళ్లు అత్యాధునిక పద్ధతులను ఉపయోగించి ప్రజలను మోసం చేస్తున్నందున ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఓటీపీలు, బ్యాంకు వివరాలు, పాస్‌వర్డ్‌లు ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులతో పంచుకోవద్దని,తెలియని లింకులు, అనుమానాస్పద యాప్‌లు, నకిలీ వెబ్‌సైట్లను ఓపెన్ చేయవద్దని ప్రజలకు సూచించారు.అలాగే పోలీసు సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ ఖాళీ సమయాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నత ఉద్యోగాల కోసం సిద్ధం కావాలని, సమయాన్ని వృథా చేయకుండా వ్యక్తిగత అభివృద్ధిపై దృష్టి పెట్టాలని సూచించారు.చెడు అలవాట్లు,ఆన్‌లైన్ బెట్టింగ్‌లు, జూదం వంటి వాటికి దూరంగా ఉండి జీవితాన్ని ఉన్నత లక్ష్యాల వైపు మలుచుకోవాలని సూచించారు.ఇటీవల విడుదలైన ఎస్ఐ, పోలీస్ కానిస్టేబుల్ నియామక నోటిఫికేషన్ల నేపథ్యంలో స్థానికంగా ఆసక్తి కలిగిన యువతకు రన్నింగ్, శారీరక దారుఢ్య పరీక్షలు, పోటీ పరీక్షల కోసం ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించేలా సంబంధిత అధికారులకు జిల్లా ఎస్పీ డా.జి. జానకి షర్మిల, ఐపీఎస్ ఆదేశాలు జారీ చేశారు.సైబర్ మోసానికి గురైనట్లు అనుమానం వచ్చిన వెంటనే ఆలస్యం చేయకుండా 1930 హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేసి, నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ ద్వారా ఫిర్యాదు నమోదు చేయాలని తెలిపారు.

# ముఖ్యమంత్రిని కలిసి రూ.100 కోట్ల నిధులు తెచ్చి సూర్యాపేటను అభివృద్ధి చేస్తాం



ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట: ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డిని కలిసి రూ.100 కోట్ల నిధులను మంజూరు చేయించుకుని సూర్యాపేటను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ మోరిశెట్టి నివేదిత లక్షాధి తెలిపారు.బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 19, 30వ వార్డుల్లో సీసీ డ్రైన్ల నిర్మాణ పనులకు వారు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వార్డుల్లో అనేక సమస్యలు తమ దృష్టికి వచ్చాయని, నిధుల కొరత కారణంగా కొన్ని అభివృద్ధి పనులు ఆలస్యమవుతున్నాయని పేర్కొన్నారు. త్వరలోనే ముఖ్యమంత్రిని కలిసి భారీగా నిధులు తీసుకువచ్చి అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తామని చెప్పారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ పదేళ్ల పాలనలో సూర్యాపేటలో ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగలేదని విమర్శించారు. అండర్ డ్రైనేజీ పేరుతో రహదారులను దెబ్బతీశారని ఆరోపించారు. 60 ఫీట్ రోడ్డులో ప్రజల రాకపోకలకు మరింత సౌకర్యం కల్పించేలా జాతీయ రహదారి 65పై అండర్‌పాస్ నిర్మాణాన్ని త్వరలో చేపడతామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ ఉల్లా, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరి కుంట్ల వేణుగోపాల్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెలుగు వెంకన్న,19వ వార్డు కౌన్సిలర్ నిమ్మల కీర్తి లవన్, 30 వార్డు కౌన్సిలర్ నామ అరుణ ప్రవీణ్, మున్సిపల్ కౌన్సిలర్లు కొండపల్లి దిలీప్ రెడ్డి, నాగుల వాసు, షేక్ జహీర్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు, ఎలిమినేటి అభినయ్, జిల్లా కాంగ్రెస్ సేవదల్ అధ్యక్షుడు ఆలేటి మాణిక్యం, తదితరులు పాల్గొన్నారు.

## చింతకింది కుటుంబ సభ్యులను పరామర్శించిన ఆత్మీయ మిత్రు బృందం



ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట: జనగామ జిల్లా రఘునాథపల్లి మండల కేంద్రం చెందిన సీనియర్ జర్నలిస్టు బీసీ రాష్ట్ర నాయకుడు చింతకింది కృష్ణమూర్తి తల్లి మల్లమ్మఇటీవల మృతి చెందడంతో బుధవారం మధ్యాహ్నం చిన్ననాటి క్లాస్మేట్లు ఆత్మీయ మిత్రులు పోలీస్ హెడ్ కానిస్టేబుల్ మర్కాల యాదిరెడ్డి.. ఎం శ్రీనివాస్ కుటుంబ సభ్యులను పరామర్శించి వారి తల్లి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు... వారు మాట్లాడుతూ మీరు ధైర్యంగా ఉండాలని.. మీకు ఏ కష్టం వచ్చినా మీకు అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు రాసమాల్లమల్లేష్.,. మాజీ వార్డు సభ్యులు ఎస్ నరేష్... రంగు శోభన్ గౌడ్... మల్లమ్మ కుటుంబ సభ్యులు రాజేశ్వరి కృష్ణమూర్తి దంపతులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సంఘాలు తరలి రావాలి

*** జిల్లా నాయకులు వీరప్ప గారి రమేష్ గౌడ్**



ప్రజాస్ఫూర్తి, మెదక్ జిల్లా: తెలంగాణ బీసీ సంఘాల ఐక్యతతోనే మన హక్కులను సాధించుకుందాం తెలంగాణ రక్షణ సేన జిల్లా నాయకులు వీరప్పరి రమేష్ గౌడ్ అన్నారు. బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బీసీ సంఘాలు అంటే ఓటు బ్యాంకు కాదని బీసీలకు రాజ్యాధికారం ఉద్యోగ అవకాశాలు రాజకీయంగా ఆర్థికంగా రాజ్యాధికారం సాధించడమే ధ్యేయంగా బీసీ సంఘాలు కదిలి రావాలని అన్నారు. తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో పార్టీ అధ్యక్షురాలు కవితక్క నాయకత్వంలో సామాజిక తెలంగాణ సంకల్ప సభ విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ చైతన్యాన్ని ప్రజల్లో రగిలించి, ప్రత్యేక తెలంగాణ ఉద్యమానికి సిద్ధాంత బాటలు వేసిన తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ సార్ కల కేవలం ప్రత్యేక రాష్ట్రం కాదు. ప్రతి వర్గానికీ సమాన హక్కులు, సమాన అవకాశాలు, సామాజిక న్యాయం అందే సామాజిక తెలంగాణ. రేపు వారి జయంతి సందర్భంగా, ఆయన కలలుగన్న “సామాజిక తెలంగాణ” కోసం “సామాజిక న్యాయ తెలంగాణ సంకల్ప సభ”తో టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత నాయకత్వంలో ఆ మహత్తర ఆశయ సాధనకు తొలి అడుగు పడనుందన్నారు.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో చదువులో రాణించాలి

*** జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్**

ప్రజాస్ఫూర్తి, ఖమ్మం జిల్లా : విద్యా ప్రమాణాల పెంపు, విద్యార్థుల శ్రేయస్సు, పరిశుభ్రమైన పాఠశాల వాతావరణం కల్పించడంలో ఉపాధ్యాయులు బాధ్యతగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు.బుధవారం ఖమ్మం కార్పోరేషన్ పరిధి రాజేంద్ర నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల నిర్వహణ, విద్యార్థుల హాజరు, మౌళిక సదుపాయాలు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి గదిని సందర్శించిన కలెక్టర్ విద్యార్థులతో ముచ్చటించి వారి చదువులు, భవిష్యత్ లక్ష్యాలు, అభిరుచుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు బోధిస్తున్న విధానం, విద్యార్థుల అభ్యాస సామర్థ్యాలను పరిశీలిస్తూ నాణ్యమైన విద్య అందించేందుకు మరింత కృషి చేయాలని సూచించారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని ప్రోత్సహించారు. విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనీఫామ్స్ ప్రతి విద్యార్థికి అన్ని సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని చదువులో రాణించాలని అన్నారు. సమయాన్నీ వృదా చేయకుండా ఉన్న సమయాన్నీ వినియోగించుకుంటూ చదువుతో పాటు క్రీడలలో శ్రద్ధ కనబర్చి విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలవాలనే లక్ష్యంతో కృషి చేయాలని సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు, విద్యా శాఖ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# ఇంకుడు గుంతలను నిర్మిద్దాం - వర్షపు నీటిని సంరక్షించుకుందాం

*** గానుగబండ గ్రామ సర్పంచ్ కడియాల పద్మ అప్పయ్య**



గరిడేపల్లి, ప్రజాస్ఫూర్తి : రాష్ట్ర ప్రభుత్వం వర్షపు నీటిని సంరక్షించి భవిష్యత్తులో ముందు తరాల వారు కూడా నీటి కోసం ఇబ్బంది పడకూడదనే మంచి ఉద్దేశంతో ప్రతి ఇంటికి ఇంకుడు గుంతలు ప్రభుత్వం నిర్మిస్తున్నదని,వీటిని మనందరం సద్వినియోగ పరచుకోవాలని గ్రామ సర్పంచ్ కడియాల పద్మ అప్పయ్య గరిడేపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఆర్ సరోజ గ్రామ ప్రజలను కోరారు. గరిడేపల్లి మండలంలోని గానుగబండ గ్రామంలో ఇంకుడు గుంతల నిర్మాణానికి శంకుస్థాపన చేసినారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంకుడు గుంతలను నిర్మించుకునే వారికి ప్రభుత్వం ఆర్థిక సహాయం చేస్తుందని ప్రభుత్వ అధికారుల సూచనల ప్రకారం గుంతల వైశాల్యం నిర్ధారించుకొని నిర్మించుకోవాలని వారు గ్రామస్తులను కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు ఎంపీ ఓ ఇబ్రహీం ఏపీవో సురేష్ పంచాయతీ కార్యదర్శి బాల సైదులు ఫీల్డ్ అసిస్టెంట్ సరిత తదితరులు పాల్గొన్నారు.

బుధవారం గరిడేపల్లి మండలంలో జరిగిన ఎస్ టి యు సభ్యత్వ నమోదు క్యాంపెయిన్ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. మండలంలోని వివిధ పాఠశాలల్లో ఉపాధ్యాయులను కలిసి ఎస్టీయూ సంఘం సభ్యత్వలను అందించారు. ఎస్ టి యు రాష్ట్ర విద్యా నిపుణులు రూపొందించిన టెట్ మెటీరియల్ను వివిధ ఉపాధ్యాయులకు అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్టియు రాష్ట్ర నాయకులు కె వి సత్యనారాయణ, మండల ఆర్థిక కార్యదర్శి గండు నాగయ్య , జిల్లా నాయకులు కట్ట బాలస్వామి, రామిశెట్టి లక్ష్మయ్య, కోట రంగయ్య, గోవిందయ్య, సతీష్, రమేష్, సివి రావు, మాధవరపు గోవిందు, బేతు సైదులు, జానకి రెడ్డి, విజయ కుమారి తదితరులు పాల్గొన్నారు

## ఉపాధ్యాయుల వేతన సవరణను అమలు చేయాలి



గరిడేపల్లి, ప్రజాస్ఫూర్తి : ఉద్యోగ ఉపాధ్యాయులు మూడేళ్లుగా ఎదురు చూస్తున్న వేతన సవరణను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని, లేని పరిస్థితుల్లో సెప్టెంబర్ నెలలో వేతన సవరణ, ఉపాధ్యాయ సమస్యలపై పెద్ద ఎత్తున పోరాట కార్యక్రమం నిర్వహిస్తామని ఎస్ టి యు సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి పాలూరి అంజయ్య, గరిడేపల్లి మండల అధ్యక్షులు మీసాల నరసింహారావు, ప్రధాన కార్యదర్శి గొర్రె నాగరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తతే రక్షణ అవగాహన పెంచుకోవాలి

*** ఏఎస్పీ సాయికిరణ్**




ప్రజాస్ఫూర్తి , భైంసా : నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండల కేంద్రంలో బుధవారం సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భైంసా ఏఎస్పీ పత్తిపాక సాయికిరణ్ మాట్లాడుతూ ఆన్‌లైన్ మోసాలు, సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వ్యక్తిగత సమాచారం, ఓటీపీలు, పాస్‌వర్డ్‌లు ఎవరితోనూ పంచుకోవద్దని, అనుమానాస్పద లింకులపై క్లిక్ చేయవద్దని హెచ్చరించారు. ఆర్థిక మోసాలకు గురైతే వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేయాలని తెలిపారు. మైనర్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్, హెల్మెట్ వినియోగంపై కూడా ప్రజలకు అవగాహన కల్పించారు.

## ఆగస్టు 10, సెప్టెంబర్ 12న జరిగే నిరసన కార్యక్రమాలను జయప్రదం చేయాలి

*** సిఐటియు పిలుపు**



ప్రజాస్ఫూర్తి , కొత్తగూడెం : సింగరేణి 12వ వేతన ఒప్పందంలో జరుగుతున్న జాప్యాన్ని నిరసిస్తూ బొగ్గు గని కార్మికుల్లో నెలకొన్న అసంతృప్తిని దృష్టిలో పెట్టుకొని జాతీయస్థాయిలో నాలుగు జాతీయ సంఘాలు సిఐటియు, ఐఎన్టీయూసీ, ఎఐటియుసి, హెచ్ఎంఎస్ తో కలసి ఆగస్టు 10న , సెప్టెంబర్ 12న బొగ్గు గని కార్మికులు పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేయాలని అన్ని ప్రధాన కార్యాలయాలను ముందు నిరసన ప్రదర్శనలు నిర్వహించడానికి తీర్మానం చేశాయని నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మంద నరసింహారావు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ముఖ్యంగా బొగ్గు గని శాఖామంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి జోక్యం చేసుకొని 12వ వేతన కమిటీని వెంటనే ఏర్పాటుకు కృషి చేయాల్సిన అవసరం ఉన్నదని లేనిపక్షంలో బొగ్గు గని కార్మికుల తీవ్ర నిరసన కార్యక్రమానికి పూర్తి బాధ్యత వహించాల్సి వస్తుందని ఆయన అన్నారు.

## బి సి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసిన ఎమ్మెల్యే రామరావ్ పటేల్



ప్రజా స్ఫూర్తి, భైంసా : బి సి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను హైదరాబాదులో బుధవారం ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ కలిశారు. నియోజకవర్గానికి సంబంధించిన పలు సమస్యలపై వారిద్దరి మధ్య చర్చ జరిగింది. సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను మంత్రికి ఎమ్మెల్యే వివరించారు. తానూర్ మండలంలోని బోసి బీసీ సంక్షేమ వసతి గృహ నిర్మాణానికి తక్షణమే కోటీ 70 లక్షల నుంచి రెండు కోట్ల రూపాయల వరకు మంజూరు చేస్తున్నట్లు మంత్రి హామీ ఇచ్చారని ఎమ్మెల్యే వెల్లడించారు. అదేవిధంగా పలు పనులకు సంబంధించిన అంశాలను చెప్పారు.

## ఎమ్మెస్పి రాష్ట్ర అధ్యక్షురాలుగా ఎండి రజియా నియామకం



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి : పద్మశ్రీ మంద క్రిష్ణ మాదిగ నాయకత్వంలో 13 సంవత్సరాలుగా ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో అనేక ఒడి దొడుకులను ఎదుర్కొని, ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో విజయం పొందడంలో భాగస్వాములైన మహబూబాబాద్ జిల్లా నుండి మాదిగ మహిళ సమాఖ్య జాతీయ అధికార ప్రతినిధి గా ఎన్నికైన ఇనుగుర్తి మణెమ్మ,మహాజన మహిళా సమాఖ్య తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు ఎండి రజియా,మమ్ములను ఉన్నత స్థాయిలో మాకు అవకాశం కల్పించిన పద్మశ్రీ మంద క్రిష్ణ మాదిగ ప్రత్యేక కృతజ్ఞతలు,మీము బుధవారం ఉన్నత స్థాయిలో ఉండడానికి మా ఉద్యమ గురువు ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి జాతీయ నాయకులు గుగ్గిళ్ల పీరయ్య మాదిగ మాకు ఉద్యమంలో సహకరించిన జాతీయ,రాష్ట్ర,జిల్లా నాయకులు,నాయకురాళ్లకు మా కృతజ్ఞతలు.

## లింగ నిర్ధారణ కనిర్వహిస్తు పరారీలో ఉన్న నిందితుడు అరెస్ట్





జనగామ, ప్రజాస్ఫూర్తి : జిల్లాలో చట్టవిరుద్ధంగా గర్భస్థ శిశువుల లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్న కేసులో పరా రీలో ఉన్న నిందితుడు వేముల ప్రవీణ్ ను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ విష యాన్ని ఇంచార్జ్ ఏసీపీ భీమా శర్మ మీడి యా సమావేశంలో వెల్లడించారు. నింది తుడి వద్ద నుంచి రెండు అల్ట్రాసౌండ్ స్కానింగ్ యంత్రాలు, ఒక కారు, రెండు మొబైల్ ఫోన్లు, రూ.1,500 నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. గతం లోనూ ఇదే తరహా కేసులో అరెస్టై నప్పటికీ నిందితుడు తన తీరు మార్చు కోలేదని, ఈ కేసులో సహకరించిన ఇత రుల కోసం దర్యాప్తు కొనసాగుతోందని పేర్కొన్నారు. లింగ నిర్ధారణ పరీక్షలు, అక్రమ గర్భస్రావాలు చట్టరీత్యా నేరమని, ఇటువంటి సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని ఏసీపీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కేసు ఛేదనలో ప్రతిభ కనబరిచిన సీఐ సత్యనారాయణ రెడ్డి, ఎస్సైలు, పోలీసు సిబ్బందిని సీపీ శ్వేత రెడ్డి అభినందించారు.

## ఆన్ లైన్ మోసాలపై జాగ్రత్తగా ఉండాలి

*** హుస్నాబాద్ ఎస్. సదానందం, ఏసీపీ**

*** హుస్నాబాద్ పాలిటెక్నిక్ కళాశాలలో సైబర్ క్రైమ్ పై అవగాహన**



హుస్నాబాద్, ప్రజాస్ఫూర్తి : సమాజంలో జరుగుతున్న ఆన్ లైన్ మోసాలపై జాగ్రత్తగా ఉండాలని హుస్నాబాద్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని హుస్నాబాద్ పోలీసులు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హుస్నాబాద్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎస్.సదానందం హాజరై మాట్లాడుతూ ఆన్ లైన్ లో లోన్లు ఇస్తామని,తక్కువ వడ్డీకి డబ్బులు వస్తాయని మోసపోవద్దని, ఆన్ లైన్ బెట్టింగ్ యాప్లు డిజిటల్ మోసాలు బాగా పెరిగిపోయాయని వీటిని విద్యార్థిని విద్యార్థులు ఆకర్షితులై మోసపోవద్దని సూచించారు.సైబర్ నేరాలు బాగా జరుగుతున్నాయని ఎప్పటికప్పుడు వాటిపై అవగాహన కలిగి ఉండాలని వీడియో క్లిప్పుల ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు. అలాగే సైబర్ నేరాలు జరిగితే ఎలా రక్షించుకోవాలో సురక్షితమైన ఆన్లైన్ వినియోగంపై విద్యార్థులకు వివరించారు.అనంతరం కళాశాల సిబ్బంది విద్యార్థుల విద్యార్థులచే సైబర్ భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ సి.ఐ కే. శ్రీధర్, సైబర్ క్రైమ్ ఎస్సై దివ్య, హుస్నాబాద్ ఎస్సై పి. లక్ష్మారెడ్డి, కళాశాల సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## పలు అభివృద్ధి పనులపై రైల్వే అధికారిని కలిసిన ఎమ్మెల్యే

మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి : మహబూబాబాద్ నియోజకవర్గానికి అత్యంత కీలకమైన రైల్వే కోచ్ ఫ్యాక్టరీతో పాటు రైల్వే 4వ లైన్ నిర్మాణ పనులపై ఎమ్మెల్యే డా" భూక్యా మురళి నాయక్ హైదరాబాద్‌లో రైల్వే శాఖ ఉన్నత అధికారి సుదర్శన్ శర్మను కలిసి పలు అంశాలపై చర్చించారు.రైల్వే కోచ్ ఫ్యాక్టరీ పనుల పురోగతిపై ఎమ్మెల్యే ఆరా తీయగా, ఇప్పటివరకు దాదాపు 90 శాతం ప్రక్రియ పూర్తయిందని అధికారులు తెలిపారు.ప్రస్తుతం డీపీఆర్ సిద్ధం చేసి పంపించాల్సి మాత్రమే మిగిలి ఉందని,అనంతరం టెండర్ ప్రక్రియ పూర్తి చేసి నిర్మాణ పనులను ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. అలాగే రైల్వే 4వ లైన్ నిర్మాణంలో భాగంగా ఎల్సీ-80 వద్ద రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణం అత్యవసరమని ఎమ్మెల్యే మురళి నాయక్ రైల్వే అధికారి మురళి కృష్ణ దృష్టికి తీసుకెళ్లారు.అండర్ బ్రిడ్జి నిర్మించకపోతే పాతబజారు, కొత్తబజారు ప్రాంతాలతో పాటు మహబూబాబాద్ పట్టణ ప్రజలు తీవ్ర రవాణా సమస్యలను ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతుందని వివరించారు.దీనిపై సానుకూలంగా స్పందించిన రైల్వే అధికారులు,ఎల్సీ-80 వద్ద అండర్ బ్రిడ్జి నిర్మాణ ప్రతిపాదనను కూడా ప్రాజెక్టులో భాగంగా చేర్చి,అవసరమైన ప్రక్రియ పూర్తి చేసి వీలైనంత త్వరగా పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యేకు హామీ ఇచ్చారు.

## ప్రజాచైతన్య యాత్రలను జయప్రదం చేయండి

*** ఎమ్మెల్యే కూనంనేని**



ప్రజాస్ఫూర్తి, కొత్తగూడెం: చుంచుపల్లి మండలంలో బాబు క్యాంపు గ్రామంలో గల సిపిఐ పార్టీ కార్యాలయం నందు మండల కార్యదర్శి వాసిరెడ్డి మురళి అధ్యక్షతన ముఖ్య కార్యకర్తలు సమావేశం నిర్వహించారు . ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పాల్గొని ఆయన మాట్లాడుతూ నిత్యవసర వస్తువులు, పెట్రో ఉత్పత్తుల ధరలను నియంత్రించాలని, పంటలకు కనీస మద్దతు ధరను చట్టబద్ధం చేయాలన్నారు. కేంద్రం మార్చిన 44 కార్మిక చట్టాలను రద్దు చేయాలని, విద్య, ఉపాధి హక్కులను రాజ్యాంగంలో ప్రాథమిక హక్కులుగా చేర్చడంతో పాటు జిల్లాలోని పల సమస్యలపై సీపీఐ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఆగస్టు 6 నుండి 14 వరకు "ప్రజా చైతన్య యాత్రలు నిర్వహిస్తున్నట్లు ఆయన అంటూ ప్రజా చైతన్య యాత్రకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి ఎస్ కె .సాబీర్ పాషా, వివిధ గ్రామ కార్యదర్శులతోపాటు , సర్పంచ్లు, వార్డ్ నెంబర్స్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణాపై కఠిన చర్యలు

*** ముస్తాబాద్ ఎస్ఐ జ్యోతి**

ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్: అక్రమ ఇసుక రవాణాపై కఠిన చర్యలు తీసుకుంటామని ముస్తాబాద్ ఎస్ ఐ జ్యోతి హెచ్చరించారు. బుధవారం ముస్తాబాద్ ఎస్ ఐ జ్యోతి పెట్రోలింగ్ చేస్తుండగా. మండలంలోని వెంకట్రావుపల్లి గ్రామ శివారులో అక్రమంగా, దొంగతనంగా ఇసుక రవాణా చేస్తున్న టిప్పర్‌ను పట్టుకున్నారు. ఆ టిప్పర్‌ను పోలీస్ స్టేషన్‌కు తరలించి, దొంగతనంగా ఇసుకను తరలిస్తున్న సిద్ధిపేటకు చెందిన డ్రైవర్ బోదాసు సంతోష్ పై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వ రాబడికి గండి కొడుతూ అక్రమ మార్గాల్లో ఇసుక రవాణా చేసే వాహనాలను సీజ్ చేస్తామన్నారు. నిబంధనలు ఉల్లంఘించి దొంగతనంగా ఇసుక తరలించే వారిపై నిరంతరం నిఘా ఉంటుందని, మండల పరిధిలో అక్రమ వ్యాపారాలు చేసే వారిపై చట్టప్రకారం చర్యలు ఉంటాయని ముస్తాబాద్ ఎస్ ఐ జ్యోతి హెచ్చరించారు.

## చింతకింది మల్లమ్మ కి ఘన నివాళులు



ప్రజాస్ఫూర్తి,సూర్యపేట : సీనియర్ జర్నలిస్ట్ చింతకింది కృష్ణమూర్తి తల్లి చింతకింది మల్లమ్మ ఇటీవల మృతి చెందగా బుధవారం వారి నివాసానికి మాజీ సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షుడు పెండ్లి మల్లారెడ్డి, రిటైర్డ్ సబ్ ఇన్స్పెక్టర్ మేకల మల్లారెడ్డి, రిటైర్డ్ asi దేవునూరి మనోహర స్వామి లు వెళ్లి మల్లమ్మ చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, మల్లమ్మ మృతి పట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. జిల్లా యువజన నాయకులు దుబ్బాక హరీష్ గౌడ్ ,మరకల మహేందర్ రెడ్డి, బాల్నే పరుశురాములు ఈ సందర్భంగా మల్లమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరుకున్నారు.

## విద్యార్థుల లీగల్ లీటరసీ క్లబ్ ప్రారంభం



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి : మహబూబాబాద్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ , మహబూబాబాద్ ఆదేశాల మేరకు "నల్సా (సంవాద్) పథకం 2025" లో భాగంగా మహబూబాబాద్‌లోని తెలంగాణ గిరిజన సంక్షేమ అర్బన్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల (బాలురు) లో "స్టూడెంట్ లీగల్ లిటరసీ క్లబ్" ను బుధవారం ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమానికి అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ వి.రాజ్ కృష్ణ విచ్చేసి విద్యార్థులకు పలు చట్టాలు, హక్కులు, లీగల్ లిటరసీ క్లబ్‌ల ప్రాముఖ్యతపై సమగ్ర అవగాహన కల్పించారు.పాఠశాల లేదా కళాశాల ప్రాంగణంలో జరిగే ర్యాగింగ్,ఇతర వేధింపుల సంఘటనలను వెంటనే 'టీచర్ ఇన్‌ఛార్జ్' దృష్టికి తీసుకువెళ్లి తగిన చర్యలు తీసుకునేలా ఈ క్లబ్‌లు సహాయపడతాయని తెలిపారు.భవిష్యత్ లో ఈ లీగల్ లిటరసీ క్లబ్ ద్వారా విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస,చర్చా పోటీలు, చిత్రలేఖనం వంటి పోటీలను నిర్వహిస్తూ చట్టపరమైన విజ్ఞానాన్ని పెంచుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు,లీగల్ లిటరసీ క్లబ్ మెంటార్ బి.నెహ్రూ, విద్యార్థులు పాల్గొన్నారు.

## తాళం వేసిన ఇంట్లో చోరీ

ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్: తాళం వేసిన ఇంట్లో చోరీ జరిగినట్లు ముస్తాబాద్ ఎస్ ఐ జ్యోతి తెలిపారు. బుధవారం ముస్తాబాద్ మండలంలోని వెంకటరావుపల్లి గ్రామానికి చెందిన బాధితుడు మిట్టపల్లి రాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం వెంకటరావుపల్లి గ్రామంలో గుర్తు తెలియని దుండగులు ఆయన ఇంటి తాళం పగులగొట్టి లోపలికి ప్రవేశించారు. బీరువాలో ఉన్న 2 గ్రాముల బంగారం ముక్కుపుడకలు, 10 తులాల వెండి ఆభరణాలు, 2000 రూపాయల నగదును అపహరించుకెళ్లారు. అపహరించబడిన ఆస్తి విలువ సుమారు 17000 రూపాయలుగా అంచనా వేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు తెలిపారు.



# డిజిటల్ యుగంలో విచక్షణ
# సమాచార ప్రవాహం – పౌరుడి బాధ్యత

**"నిజం బూట్లు వేసుకునే లోపే, అబద్ధం ప్రపంచమంతా చుట్టి వస్తుంది" అన్న నానుడి నేటి డిజిటల్ యుగంలో అక్షర సత్యమైంది. అరచేతిలో ఇమిడిపోయే స్మార్ట్‌ఫోన్ ద్వారా సమాచారం క్షణాల్లో మన గడప తాడుతోంది. కానీ, ఈ సమాచార ప్రవాహంలో సత్యం ఏది? అసత్యం ఏది? అని విశ్లేషించుకునే తీరిక మనకు ఉందా? ఒక చిన్న 'ఫార్వర్డ్' బటన్ ద్వారా మనం చేస్తున్న పని, సమాజంపై ఎంతటి ప్రభావాన్ని చూపుతుందో ఎప్పుడైనా ఆలోచించామా? సాంకేతికత వికసించిన ఈ కాలంలో, జ్ఞానాన్ని అందిపుచ్చుకోవాల్సిన మనం, అవాస్తవాల మాయాజాలంలో చిక్కుకుపోతున్నామా? ఈ సంక్లిష్టమైన డిజిటల్ కాలపు సవాళ్లను, బాధ్యతాయుతమైన పౌరుడిగా మన కర్తవ్యాన్ని చర్చించేదే ఈ ప్రత్యేక ఎడిటోరియల్.**






నేటి సమాజంలో సాంకేతికత మనిషి జీవితంలో ఒక అంతర్భాగమైపోయింది. ఉదయం నిద్రలేచింది మొదలు రాత్రి పడుకునే వరకు ప్రతి నిమిషం మనం డిజిటల్ ప్రపంచంతో అనుసంధానమై ఉంటున్నాం. స్మార్ట్‌ఫోన్లు, సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లు సమాచారాన్ని అరచేతిలోకి చేరవేస్తున్నాయి. అయితే, ఈ సమాచార విస్ఫోటనం ఒకవైపు విజ్ఞానాన్ని అందిస్తుంటే, మరోవైపు అవాస్తవాలు, తప్పుడు ప్రచారాలు (Fake News) కూడా అదే వేగంతో విస్తరిస్తున్నాయి. ఈ నేపథ్యంలో, ఒక బాధ్యతాయుతమైన పౌరుడిగా మనం ఎలా వ్యవహరించాలి? అనేది నేడు అతిపెద్ద ప్రశ్న.




*** సమాచారం - విజ్ఞానం మధ్య వ్యత్యాసం**

సమాచారం అంటే కేవలం డేటా మాత్రమే. అది నిజం కావచ్చు లేదా అబద్ధం కావచ్చు. కానీ విజ్ఞానం అంటే ఆ సమాచారాన్ని విశ్లేషించి, అందులోని సత్యాసత్యాలను గ్రహించే సామర్థ్యం. సోషల్ మీడియాలో వచ్చే ఒక వీడియోను గానీ, మెసేజ్‌ను గానీ చూడగానే దాన్ని నిజమని నమ్మేయడం నేటి సమాజంలో అతిపెద్ద బలహీనతగా మారింది. భావోద్వేగాలను రెచ్చగొట్టే వార్తలు క్షణాల్లో వైరల్ అవుతున్నాయి. ఇలాంటి సమయంలో మనకు కావలసింది 'క్రిటికల్ థింకింగ్' (విమర్శనాత్మక ఆలోచన).

**తప్పుడు ప్రచారాల పర్యవసానాలు**

తప్పుడు వార్తల వల్ల కలిగే నష్టాలు ఊహాతీతం. వ్యక్తిగత ప్రతిష్ట దెబ్బతినడమే కాకుండా, కొన్నిసార్లు సమాజంలో మతపరమైన, ప్రాంతీయపరమైన ఘర్షణలకు దారితీస్తున్నాయి. ఆర్థిక పరమైన మోసాలు, సైబర్ నేరాలు కూడా సోషల్ మీడియా వేదికగానే మొదలవుతున్నాయి. ఒక అవాస్తవ వార్తను షేర్ చేయడం ద్వారా తెలియకుండానే మనం అశాంతికి కారణమవుతున్నామనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలి.

**మనం చేయవలసినవి ఏమిటి?**

1. ధృవీకరించుకోవడం (FactCheck): ఏదైనా వార్త వాట్సాప్ గ్రూపుల్లో వచ్చినంత మాత్రాన అది నిజం కాదు. దానిని నమ్మకముందే విశ్వసనీయమైన వార్తా సంస్థల ద్వారా లేదా అధికారిక వెబ్‌సైట్ల ద్వారా నిజనిర్ధారణ చేసుకోవాలి.
2. ప్రేరేపితం కావద్దు: తరచుగా కొన్ని వార్తలు మనుషుల కోపాన్ని, ఆందోళనను రెచ్చగొట్టేలా ఉంటాయి. అటువంటి వార్తలను చూసినప్పుడు వెంటనే స్పందించకుండా, కొంత సమయం వేచి చూసి ఆలోచించాలి.
3. బాధ్యతాయుతమైన షేరింగ్: 'ఫార్వర్డ్' బటన్ నొక్కే ముందు, "నేను షేర్ చేస్తున్న ఈ సమాచారం వల్ల ఎవరికైనా హాని కలుగుతుందా?" అని ఒక్క క్షణం ఆలోచించండి. లేనిపక్షంలో ఆ సమాచారాన్ని అక్కడితోనే ఆపివేయడం ఉత్తమం.
4. సైబర్ అక్షరాస్యత: టెక్నాలజీ పెరుగు తున్న కొద్దీ దానిపై అవగాహన పెంచు కోవడం అవసరం. మన వ్యక్తిగత వివరాలను, పాస్‌వర్డ్‌లను ఎవరితోనూ పంచుకోకూడదు.

**ముగింపు**

సాంకేతికత అనేది ఒక కత్తి వంటిది. దానిని అజ్ఞానంతో వాడితే మనకే హాని కలుగుతుంది, అదే విచక్షణతో వాడితే సమాజ ప్రగతికి తోడ్పడుతుంది. డిజిటల్ యుగంలో 'జ్ఞానమే శక్తి' మాత్రమే కాదు, 'సత్యమే ఆయుధం'. అవాస్తవాలను తుడిచిపెట్టి, నిజాలను వ్యాప్తి చేయడం ద్వారా ఒక ఆరోగ్యకరమైన, సురక్షితమైన సమాజాన్ని నిర్మించుకుందాం. సమాచార ప్రవాహంలో కొట్టుకుపోకుండా, విచక్షణ అనే చుక్కానితో ముందుకు సాగుదాం.








# విద్యార్థులను చితకబాదిన సర్పంచ్ భర్త



ప్రజా స్ఫూర్తి, భైంసా : నిర్మల్ జిల్లా తానుర్ మండలం సింగన్ గావ్ గ్రామం పాఠశాల ముగించుకొని గ్రామపంచాయతీ భవనం ముందు వున్నా ఇసుక కుప్ప పై ఆడినందుకు ముగ్గురు పిల్లలను చితకాబాదిన సర్పంచ్ భర్త రాము.పిల్లలను కొట్టేటప్పుడు స్థానికులు ఆపడానికి ప్రయత్నించినా పిల్లలను ఘోరంగా కొట్టి నేనే సర్పంచ్ ని అంటూ చెలరేగిపోయిన సర్పంచ్ భర్త రాము.సర్పంచ్ భర్త పై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన,పిల్లల తల్లితండ్రులు. సర్పంచ్ ఆగడలు రోజురోజుకు మిత్తిమీరుతున్నాయని, పిల్లలను కొట్టిన సర్పంచ్ భర్త పై కఠినంగా చర్యలు తీసుకోవాలని తల్లితండ్రులు కోరుతున్నారు.

# సైబర్ నేరాల నివారణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

*** జిల్లా ఎస్పీ డా"శబరీష్, ఐపీఎస్**



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి : సురక్షా కా తిరంగా – సైబర్ స్వతంత్ర తెలంగాణ" సైబర్ అవగాహన ప్రచార పోస్టర్లను ఆవిష్కరించి కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ డా. శబరీష్ ప్రారంభించారు. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో స్వాతంత్ర్య మాసోత్సవాల సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న "సురక్షా తిరంగా – సైబర్ స్వతంత్ర తెలంగాణ" సైబర్ అవగాహన కార్యక్రమాల్లో భాగంగా మహబూబాబాద్ జిల్లా సైబర్ క్రైమ్ విభాగం ఆధ్వర్యంలో మహబూబాబాద్ ప్రభుత్వ మెడికల్ కళాశాలలో మెడికల్ విద్యార్థులకు సైబర్ భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్ సైబర్ అవగాహన పోస్టర్లను ఆవిష్కరించి,విద్యార్థులు, అధ్యాపకులతో సైబర్ భద్రత ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం సైబర్ భద్రత, డిజిటల్ సెక్యూరిటీ, ఆన్‌లైన్ మోసాల నివారణపై అవగాహనకల్పించారు.సదస్సులో స్టాక్ మార్కెట్ మరియు బిజినెస్ ఇన్వెస్ట్‌మెంట్ మోసాలు, డిజిటల్ అరెస్ట్ మోసాలు, ఓటీపీ-కేవైసీ మోసాలు, ఫేక్ లింకుల ద్వారా జరిగే మోసాలు, సోషల్ మీడియా మోసాలు, కృత్రిమ మేధ ఆధారిత డీప్‌ఫేక్ మోసాలు వంటి వివిధ రకాల సైబర్ నేరాలపై విద్యార్థులకు సమగ్ర అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా జిల్లా సైబర్ సెల్ ఇన్‌స్పెక్టర్ నరేష్‌మాట్లాడుతూ, సైబర్ భద్రతపై పోలీసు శాఖ చేపడుతున్న అవగాహన కార్యక్రమాలు నేటి పరిస్థితుల్లో అత్యంత అవసరమని అన్నారు. కార్యక్రమంలో అందించిన సూచనలను ప్రతి సంస్థ, ప్రతి కార్యాలయం, ప్రతి ఉద్యోగికి చేరేలా విస్తృత ప్రచారం నిర్వహిస్తామని తెలిపారు.ప్రస్తుతం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో ఎవరి ముఖచిత్రం, స్వరాన్నైనా పోలి ఉండే వీడియోలు, ఆడియోలు సులభంగా సృష్టించే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఉన్నతాధికారులు, స్నేహితులు లేదా బంధువుల పేరుతో వీడియో కాల్స్, వాయిస్ కాల్స్ లేదా సోషల్ మీడియా సందేశాలు వచ్చినా వెంటనే నమ్మకుండా వాటి నిజానిజాలను నిర్ధారించుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్ మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా సైబర్ భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఈసారి ముఖ్యంగా ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్స్ నివారణపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు.

# జైల్ భరోను జయప్రదం చేయాలి

**- కల్లూరి మల్లేశం**



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: వి బి జి రామ్ జి ఉపాధి హామీ పథకం రద్దు చేసి పాత పథకాన్ని కొనసాగించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 10వ తేదీన నిర్వహించ తలపెట్టిన జైల్ బరో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం పిలుపునిచ్చారు. చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం గ్రామంలోని భవన నిర్మాణ కార్మిక సంఘం, అందోల్ మాతా ట్రాక్టర్ డ్రైవర్స్ యూనియన్ ల జనరల్ బాడీ సమావేశాలు బుధవారం నిర్వహించారు. ఈ సమావేశాలకు ముఖ్య అతిథిగా హాజరైన కల్లూరి మల్లేశం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కోడ్ లు రద్దు చేయాలని, విద్యుత్ సవరణ చట్టం ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. కార్మికులు సుదీర్ఘ పోరాటాలతో సాధించుకున్న హక్కులను కాలరాసిందని ఆరోపించారు. 4లేబర్ కోడ్లను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. 2005 మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసి, దాని బడ్జెట్‌ను తగ్గించే కుట్రలను అడ్డుకోవాలని సూచించారు. ఆహార భద్రతా చట్టంలో పేదలకు నాణ్యమైన బియ్యం కోత విధింపు చర్యలను విరమించుకోవాలని స్పష్టం చేశారు. జైల్ బరో కార్యక్రమానికి ప్రజలు నాయకులు కార్యకర్తలు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి యండి పాషా, మండల కన్వీనర్ ఆదిమూలం నందీశ్వర్, భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు దౌడి యాదగిరి, నాయకులు అంజయ్య, నరసింహ, సుదర్శన్, పాండు, మల్లయ్య, తిరుమలేష్, సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి బిడ్డకు తల్లిపాలు తప్పనిసరి

**: - సర్పంచ్ సుర్వి మల్లేష్ గౌడ్**



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: పుట్టిన ప్రతి బిడ్డకు తక్కువ సమయంలోనే తల్లిపాలు తప్పనిసరిగా పట్టాలని సర్పంచ్ సుర్వి మల్లేష్‌గౌడ్ అన్నారు. చౌటుప్పల్ మండలం అంకిరెడ్డిగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని అంగన్వాడి 1,2 సెంటర్లలో తల్లిపాల వారోత్సవాలలో భాగంగా బుధవారం అన్నప్రాసన్న కార్యక్రమం, ఆరోగ్య లక్ష్మి కమిటీ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా సర్పంచ్ సుర్వి మల్లేష్ గౌడ్ హాజరై, చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డ బరువు, ఎదుగుదలకు దోహదపడతాయన్నారు. అంగన్వాడి టీచర్లతో వివరాలను అడిగి తెలుసుకుని పుట్టిన బిడ్డ తల్లి ఆరోగ్యకరంగా, పౌష్టికంగా ఉండేటట్లు చూసుకోవాలని అలాగే అంగన్వాడీ టీచర్స్ కు సూచించారు. గ్రామంలోని ప్రతి పుట్టబోయే బిడ్డల భవిష్యత్తు గాని ఆరోగ్యం గాని అంగన్వాడి టీచర్ల బాధ్యత ఎంతో ఉంటుందన్నారు. అంగన్వాడి టీచర్లు నల్ల జయప్రద గారు, సప్పిడి కల్పనలను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం అధ్యక్షురాలు పెండెం లక్ష్మి, ఉపాధ్యాయులు లక్ష్మణాచారి, జి పద్మ, ఆశ వర్కర్స్ బొడిగె అమృత, బొల్లు అండాలు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.



# రామ్ సరసన సంయుక్త..

యంగ్ హీరో రామ్ పోతినేని నటిస్తూ, దర్శకత్వం వహిస్తున్న చిత్రం 'రాపో23'. హైదరాబాద్లో చిత్రీకరణ జరుపుకుంటున్న ఈ సినిమాలో సంయుక్త కథానాయికగా ఎంపికైనట్లు సమాచారం. భీమ్లా నాయక్, బింబిసార, విరూపాక్ష వంటి విజయాలతో గుర్తింపు తెచ్చుకున్నది సంయుక్త. ఇటీవల కొంతకాలంగా వరుస డిజాస్టర్లతో ఇబ్బందిపడుతోంది. అఖండ 2, డెవిల్ చిత్రాలు ఆశించిన స్థాయిలో ఫలితాలను అందుకోలేకపోయాయి. ఈ నేపథ్యంలో రామ్ సరసన ఆమె జోడీ ఆసక్తి రేపుతోంది. కెరీర్లో మరో విజయాన్ని అందుకోవాలని చూస్తున్న రామ్కు కూడా ఈ చిత్రం కీలకంగా మారింది. విభిన్నమైన కథతో తెరకెక్కుతున్న ఈ సినిమాలో తన పాత్రకు మంచి ప్రాధాన్యం ఉందని తెలుస్తోంది. గతంలో వరుస విజయాలతో సంయుక్తకు వచ్చిన క్రేజ్.. ఇటీవల కాస్త తగ్గిందనే చర్చ జరుగుతోంది. సరైన కథ, బలమైన పాత్ర దొరికితే మళ్లీ పుంజుకోవడం ఖాయమని సినీ వర్గాలు భావిస్తున్నాయి. రామ్–సంయుక్త జోడీ తెరపై ఎలా ఆకట్టుకుంటుంది? ఈ చిత్రం ఇద్దరి కెరీర్లకు ఎలాంటి మలుపు ఇస్తుంది? అన్నది ఆసక్తిగా మారింది. ప్రస్తుతం సంయుక్త తెలుగులో స్వయంభు, స్లమ్ డాగ్ : 33 టెంపుల్ రోడ్, ది బ్లాక్ గోల్డ్ మూవీస్తో పాటు మలయాళంలో రామ్, తమిళంలో బెంజ్ చిత్రాల్లో నటిస్తోంది.



# రకుల్ కొత్త ప్రయోగం..

భారీ అంచనాలతో తెరకెక్కుతున్న 'రామాయణం' చిత్రంలో రకుల్ ప్రీత్ సింగ్ కీలక పాత్రలో కనిపించనున్నది. ఇందులో ఆమె శూర్పణఖ పాత్రను పోషిస్తున్నది. రణ్బీర్ కపూర్ శ్రీరాముడిగా, సాయి పల్లవి సీతాదేవిగా, యష్ రావణుడిగా నటిస్తున్న ఈ చిత్రంలో రకుల్ పాత్రపై ఆసక్తి నెలకొంది. ఇప్పటివరకు గ్లామర్ పాత్రలతో గుర్తింపు తెచ్చుకున్న రకుల్కు శూర్పణఖ పాత్ర భిన్నమైన సవాల్గా మారనున్నది. పురాణాల్లో ప్రతికూల కోణంలో కనిపించే ఈ పాత్రలోని సంక్లిష్టతే తనను ఆకట్టుకుందని రకుల్ తెలిపింది. సాధారణంగా ఒకే కోణంలో చూసే పాత్రలను కొత్త దృష్టితో చూపించే అవకాశాలు నటిగా తనకు ఆసక్తిని కలిగిస్తాయని పేర్కొంది. 'రామాయణం'లో శూర్పణఖ పాత్ర ద్వారా తన నటనలోని మరో కోణాన్ని ప్రేక్షకులకు పరిచయం చేసే అవకాశం లభించిందని చెప్పింది. తెలుగు, హిందీ చిత్రాల్లో పలు విభిన్న పాత్రలు చేసిన రకుల్కు ఈ సినిమా కెరీర్లో మరో కీలక మలుపుగా మారనుంది. ఇటీవల విడుదలైన టీజర్లో రకుల్ లుక్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. భారీ స్థాయిలో రూపొందుతున్న ఈ చిత్రంలో శూర్పణఖ పాత్ర ఎలా ఉండబోతుందన్నది ఆసక్తికరంగా మారింది.

# 'కరికాల'గా సందీప్ కిషన్



యంగ్ హీరో సందీప్ కిషన్ కథానాయకుడిగా, దర్శకుడు ఉగంధర్ ముని తెరకెక్కిస్తున్న పాన్ ఇండియా చిత్రానికి 'కరికాల' అనే టైటిల్ను ఖరారు చేశారు. ఇప్పటికే కాన్సెప్ట్ పోస్టర్తో ఆసక్తి రేకెత్తించిన చిత్రబృందం తాజాగా ఫస్ట్లుక్ను విడుదల చేసింది. ఇందులో సందీప్ కిషన్ దట్టమైన అరణ్యంలో గుర్రంపై దూసుకెళ్తూ, చేతిలో కత్తితో యోధుడి అవతారంలో చూపించారు. పక్కనే సమాంతరంగా సింహం పరుగెత్తుతున్న దృశ్యం పోస్టర్కు మరింత ఆకర్షణను తీసుకొచ్చింది. ఫస్ట్లుక్ను బట్టి చూస్తే సోషియో ఫాంటసీ జానర్ చిత్రంగా తెలుస్తోంది. సందీప్ కిషన్ కెరీర్లో తొలిసారిగా ఆయన పూర్తి స్థాయి యోధుడి పాత్రలో నటిస్తుండటం విశేషం. రెండు భాగాలుగా ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ చిత్రంలో తొలి భాగాన్ని 2027 జూలై 2న, రెండో భాగాన్ని అక్టోబర్ 28న విడుదల చేయనున్నట్లు నిర్మాతలు ప్రకటించారు.





# రాకాలో జాన్వీ?

అల్లు అర్జున్, అట్లీ కాంబినేషన్లో తెరకెక్కుతున్న పాన్ ఇండియా చిత్రం 'రాకా'లో బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ నటిస్తున్నారనే ప్రచారం మరోసారి తెరపైకి వచ్చింది. తాజాగా ఆమె సోషల్ మీడియాలో షేర్ చేసిన ఓ ఫొటో దీనికి కారణమైంది. 'లైట్స్ ఆన్.. డ్రీమ్స్ రోలింగ్.. డే 1 ఆఫ్ సంథింగ్ మాసివ్' అంటూ జాన్వీ పంచుకున్న పోస్ట్ను అభిమానులు 'రాకా' చిత్రీకరణతో ముడిపెడుతున్నారు. దీంతో ఆమె ఈ ప్రాజెక్టులో భాగమయ్యారనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అయితే, దీనిపై చిత్ర నిర్మాణ సంస్థ సన్ పిక్చర్స్ లేదా జాన్వీ వర్గం నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. ఫాంటసీ యాక్షన్ నేపథ్యంలో రూపొందుతున్న ఈ చిత్రంలో దీపికా పదుకొణె కథానాయికగా నటిస్తున్నట్లు సమాచారం. మృణాల్ ఠాకూర్, రష్మిక మందన్న పేర్లతో పాటు జాన్వీ కపూర్ పేరు కూడా పరిశీలనలో ఉందనే వార్తలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం ముంబయిలో సినిమా చిత్రీకరణ కొనసాగుతోంది. 2026 చివరి నాటికి షూటింగ్ పూర్తి చేసి, 2027 డిసెంబరులో విడుదల చేయాలనే ప్రణాళికలో చిత్ర బృందం ఉన్నట్లు తెలుస్తోంది.

# రాషా తడానీకి నిరాశ

బాలీవుడ్ నటి రవీనా టాండన్ కుమార్తె రాషా తడానీ తెలుగు తెరకు పరిచయమైన చిత్రం 'శ్రీనివాస మంగాపురం'. అజయ్ భూపతి దర్శకత్వం వహించిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో ప్రభావం చూపలేకపోయింది. తొలి హిందీ చిత్రం నుంచి వచ్చిన 'ఉయ్ అమ్మ' పాటతో భారీ గుర్తింపు తెచ్చుకున్న రాషా.. అదే ఉత్సాహంతో టాలీవుడ్లోనూ మంచి ఆరంభం అందుకుంటుందని భావించింది. అయితే, తొలి తెలుగు సినిమా ఫలితం ఆమెకు నిరాశనే మిగిల్చింది. ప్రేక్షకుల్లోనూ ప్రత్యేక గుర్తింపు పొందేందుకు మరికొంత సమయం పట్టే అవకాశం ఉంది. అయితే ఈ చిత్రం తనకు ఎంతో ప్రత్యేకమని రాషా చెబుతోంది. సినిమా తన మనసుకు దగ్గరైనదంటూ సోషల్ మీడియా వేదికగా తెలిపింది. ప్రస్తుతం ఆమె తెలుగు సినిమాల్లో కొనసాగుతుందా? లేక బాలీవుడ్పై దృష్టి పెడుతుందా? అన్నది ఆసక్తికరంగా మారింది.

Printed , Published & Owned by GADDAMEDI BALARAJU, Printed, at YAGNA PRINTERS AND PUBLICATIONS # 18-105/4,Opp:SBI,Hanumanpet,Malkajgiri (M),Medchal-Malkajgiri District,Telangana State-500047 And Publishedat H. NO: 4-54-246,.Maqdum Nagar, Jagathgirigutta,IDA Jeedimetla,Balanagar Township,Medchal-Malkajgiri ,Telangana-500037 Editor : GADDAMEDI BALARAJU Cell: 9848802025 RNI.No. APTEL/2009/29786.